
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 52 విశాఖపట్నం, 30 నవంబరు 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఎన్నికల వేళ సీఎం జగన్ వ్యూహాత్మక నిర్ణయాలు!



ఏపీలో ఎన్నికల వేళ సీఎం జగన్ వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. పాలనా, పార్టీ పరంగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పార్టీ శ్రేణులను ప్రజలతో మమేకం అయ్యేలా ప్రణాళికలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి ఇప్పుడు పెట్టుబడులు - ఉపాధి కల్పన పైన ఫోకస్ చేసారు. కొత్త పరిశ్రమలకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఏపీలో పెట్టుబడులు - ఉపాధి కల్పన పైన స్పష్టత ఇచ్చారు. ఒక్క ఫోన్ కాల్ దూరంలో అందుబాటులో ఉంటామని ఇన్వెస్టర్లకు హామీ ఇచ్చారు.

**శంకుస్థాపన :** ముఖ్యమంత్రి జగన్ కొత్త పరిశ్రమలకు శంకుస్థాపన చేసారు. వీటి ద్వారా 21,079 మందికి ఉపాధి అందనుంది. మౌలిక సదుపాయాల అభివృద్ధి రంగంలో ఏర్పాటు చేయనున్న 17 ప్రాజెక్టుల్లో గుంటూరు, హిందూపూర్, మచిలీపట్నంలో రూ.670 కోట్లతో పూర్తయిన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఏలూరు జిల్లాలో స్టార్చ్ ప్రాసెసింగ్ యూనిట్, విజయనగరం, కర్నూలులో ఏర్పాటు చేసే ఆర్టీఈ..ఆర్టీసీ ఉత్పత్తుల తుయారీ పరిశ్రమలకు శంకుస్థాపన చేశారు. పారిశ్రామిక రంగం పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసినట్లు వెల్లడించారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ మీట్ లో 13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చేలా ప్రణాళికలు వేసుకున్నామని జగన్ చెప్పారు.

**కొత్త ఉద్యోగాలు:** ఆరు లక్షల ఉద్యోగాల దిశగా అడుగులు వేస్తున్నామని వెల్లడించారు. ఒప్పందం చేసుకున్న పరిశ్రమలు నెలకొల్పేలా ప్రతీ నెలా సమీక్ష చేస్తూ పురోగతి కోసం చర్యలు తీసుకున్నామని వివరించారు. 33 యూనిట్లు ఇప్పటికే ఏర్పాటై ఉత్పత్తులు ప్రారంభించాయని (మిగతా 2లో)

## వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రారంభం : కలెక్టర్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాల గురించి ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించే దిశగా భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కార్యక్రమం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర అని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున తెలిపారు.

బుధవారం విశాఖపట్నం జిల్లా ఆనందపురం ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 4 రూరల్ మండలాల్లో గల 79 గ్రామ పంచాయతీల్లో రోజుకు రెండు పంచాయతీలు చొప్పున 40 రోజుల పాటు (మిగతా 2లో)

## సుప్రీంలో ఓటుకు నోటు కేసు



మరో సారి ఓటు కు నోటు కేసు తెర పైకి వచ్చింది. ఓటుకు నోటు కేసులో చంద్రబాబును ముద్దాయిగా చేర్చాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన మంగళగిరి వైసీపీ ఎమ్మెల్యే ఆర్కే..ఇదే సమయంలో తెలంగాణ ఏసీబీ నుంచి ఓటుకు నోటు కేసును సీబీఐకి బదిలీ చేయాలంటూ మరో పిటిషన్ దాఖలు చేసారు. ఈ కేసు తదుపరి విచారణ జనవరి రెండోవారానికి ధర్మాసం వాయిదా వేసింది. (మిగతా 2లో)

## మరో చైనా మహమ్మారి ?

### కేంద్రం హెచ్చరికలతో ఆరు రాష్ట్రాల్లో అలర్ట్



చైనాలో పుట్టిన కోవిడ్ వైరస్ ప్రపంచవ్యాప్తంగా రేపిన కల్లోలం మర్చిపోకముందే ఇప్పుడు మరోసారి డ్రాగన్ దేశం నుంచి మరిన్ని శ్వాస సంబంధిత (మిగతా 2లో)

## ఇక ఏపీపై పవన్ ఫోకస్



ఏపీలో టీడీపీతో పొత్తు ప్రకటన తర్వాత తమ పార్టీ శ్రేణుల్ని ఎన్నికలకు సన్నద్ధం చేసే పనిలో బిజీగా ఉన్న జనసేనకు తెలంగాణ ఎన్నికల రూపంలో బ్రేక్ పడింది. అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రచారం,వ్యూహాల్లో బిజీగా ఉండటంతో టీడీపీతో సమన్వయ భేటీల తర్వాత ఏపీలో జనసేన కార్యకలాపాలకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లయింది. ఇప్పుడు రేపటితో తెలంగాణ ఎన్నికల పోలింగ్ కూడా ముగియనుండటంతో డిసెంబర్ 1 నుంచి ఏపీపై పూర్తి స్థాయి ఫోకస్ పెట్టేందుకు సిద్ధమవుతోంది. (మిగతా 2లో)

## ఏపీ లో ఫిబ్రవరి 2న ఎలక్షన్ కోడ్

### మార్చి 6న ఎన్నికలు - 3 కోట్ల 69 లక్షల మంది ఓటర్లు

ఆంధ్రప్రదేశ్ ఎలక్షన్ కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలుస్తుంది. 2024 ఫిబ్రవరి 2న ఎన్నికల కోడ్ ప్రకటించే అవకాశం ఉంది. మార్చి 6న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపద్యంలో రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచార వేగాన్ని పెంచారు. ఏపీలో విమర్శలు ప్రతి విమర్శలు మధ్య ఎన్నికల సంఘం నూతన ఓటర్ల లిస్టు తయారుచేసింది. తన కార్యక్రమాలు ముమ్మరం చేసింది.

ఓ వైపు ఈవీఎం ల మీద అవగాహన కల్పిస్తూ, మరో వైపు ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలెట్టింది.

ఇక తాజాగా ఏపీలో వున్న ఓటర్ల సంఖ్యని ఎన్నికల సంఘం రిలీజ్ చేసింది.ఇక ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం ఏపీలో సుమారు 3 కోట్ల 69 లక్షల 33 వేల 91 మంది ఓటర్లు వున్నట్లు తెలుస్తుంది.

ఇక ఇందులో పురుషుల ఓటర్లు 1,83,24,588 మంది వుండగా, మహిళలు 1,86,04,742 మంది వున్నారని తెలుస్తుంది, ఇక థర్డ్ జెండర్ ఓటర్స్ 3,761 మంది వున్నారని ఎన్నికల సంఘం లెక్కల్లో పేర్కొంది.ఇక రాష్ట్రంలో అత్యధికంగా చంద్రగిరి నియోజకవర్గంలో ఓటర్లు వుండగా, అత్యల్పంగా నర్సాపురం నియోజకవర్గంలో వున్నారని ఎన్నికల సంఘం నిర్ధారించింది.

## జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2 వతేది జాబ్‌మేళా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన పత్రికా సమావేశంలో సిబిఐ మాజీ జేడీ వి.వి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జేడీ ఫౌండేషన్ మరియు నిపున హ్యూమన్ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 2 వ తేదీన మధురవాడ క్రికెట్ స్టేడియం వెనుక ఉన్న సాంకేతిక ఇంజనీరింగ్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని లక్ష్మీనారాయణ తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, ఇప్పుడు వచ్చే స్పందన బట్టి, అవసరాన్ని బట్టి భవిష్యత్తులో కూడ జాబ్ మేళా నిర్వహిస్తామని ఆయన అన్నారు. యువతకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ప్రభుత్వాల మీద సమాజంలో ఉన్న పెద్ద వాళ్ల మీద ప్రతి ఒక్కరి మీద ఉందని, కష్టపడి పెంచి పోషించిన తల్లిదండ్రులకు ప్రతి యువత ఉద్యోగం చేసి కుటుంబానికి చేయూతనివ్వాలని, యువత తమ కాళ్ల మీద తాము నిలబడి సమాజంలో మంచి విషయాలలో కూడ పాల్గొనాలని లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ కన్వీనర్ ప్రియాంక దండి, కృష్ణ మోహన్, నిశ్చల్, నాగరాజు, సాంకేతిక కాలేజీ ప్రతినిధి కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో గంజాయి రవాణా చేసేది కొరియర్ బాయ్ లే

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖనగరపరిధిలో గంజాయా వ్యాపారం చేసేది వివిధ రకాల కొరియర్ సంస్థలకు చెందిన బాయ్ లేనని నగర పోలీస్ కమిషనర్ డా.రవిశంకర్ పేర్కొన్నారు. బుధవారం టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి సిపి నేరుగా టూటౌన్ పరిధిలోని కొబ్బరి తోట ప్రాంతాల్లో దాడుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవాణాకి సిద్ధంగా ఉంచిన 200 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, తమకు పక్కా సమాచారం రావడంతో దాడులు చేసినట్టు ఆయన తెలియజేశారు. నగరంలో పలువురు కొరియర్ బాయ్ ల ద్వారా గంజాయి మెటీరియల్ రవాణా జరుగుతుందని అన్నారు. (మిగతా 2లో)

## మల్కిపురంలో యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ సెంటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**మల్కిపురం, (విశాఖ సమాచారమ్):** మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ గ్రూప్, తమ చైన్ హాస్పిటల్స్ ప్రాజెక్ట్ లో భాగంగా మల్కిపురంలో 27 వ తేదీ సోమవారం "మెడ్ యునైటెడ్ యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ సెంటర్" ను జిల్లా గౌరవ మేజిస్ట్రేట్ & కలెక్టర్ శ్రీ హిమాంశు శుక్లా గారి చేతుల మీదుగా ప్రారంభించారు.

కిమ్స్ మరియు మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ ఫౌండర్ చైర్మన్ కె.వి.వి.సత్యనారాయణ రాజు అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభోత్సవ సభకు జిల్లా కలెక్టర్ శ్రీ హిమాంశు శుక్లా , రాజోలు ఎం.ఎల్.ఏ. శ్రీ రాపాక వర ప్రసాద్ మరియు పాలకొల్లు ఎం.ఎల్.ఏ. ఎం.రామా నాయుడు ముఖ్య అతిధులుగా విచ్చేయగా, స్థానిక ఎం.పి.టి.సి., జెడ్.పి.టి.సి.లు మరియు షుమారు 500 మందికి పైగా పుర ప్రముఖులు పాల్గొన్నారు.

కె.వి.వి.సత్యనారాయణ రాజు మాట్లాడుతూ అమలాపురంలో 2002 వ సంవత్సరంలో కిమ్స్ హాస్పిటల్ స్థాపించి వైద్య సేవలు అందిస్తున్నామని, గత ఏడాది అమలాపురం లో మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్ మరియు తాటిపాక, రాజోలు లలో కూడా క్లినిక్ లను స్థాపించామని, గ్రామీణ ప్రాంతాల వారు యాక్సిడెంట్ లేదా పాము కాటు వంటి అత్యవసర పరిస్థితులలో హాస్పిటల్ కు చేరే లోపే ప్రాణాలను పోగొట్టుకోవడం గమనించి యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ వైద్య సేవలు ప్రతి మండలం లోనూ అందుబాటులో ఉంటే చాల మంది ప్రాణాలు కాపాడగలమనే ఆలోచనతో ఈ మెడ్ యునైటెడ్ చైన్ హాస్పిటల్స్ - యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ సెంటర్ లను మన జిల్లా లోని ప్రతి మండల కేంద్రం లో ను ఏర్పాటు చేయాలని తమ ఆకాంక్ష అని తెలిపారు. త్వరలో రావుల పాలెం మరియు ముమ్మిడివరం ప్రాంతాలలో కూడా ఈ తరహా క్లినిక్ లను ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్తులో ఈ తరహా హాస్పిటల్స్ ను మన పొరుగు రాష్ట్రాలలో కూడా స్థాపించే ఆలోచన చేస్తున్నామని తెలిపారు.

కలెక్టర్ హిమాంశు శుక్లా మాట్లాడుతూ ఈ తరహా యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ హాస్పిటల్స్ ప్రారంభించి అతి తక్కువ సమయంలో అత్యవసర వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడాలనే శ్రీ కె.వి.వి.సత్యనారాయణ రాజు ఆలోచన చాలా గొప్పదని, ఇది పలువురికి ఆదర్శం కాగలదని తెలిపారు. కేవలం ప్రభుత్వ పథకాలు మరియు సదుపాయాలు ప్రజలందరి అవసరాలను తీర్చడం కష్టమని, ఇటువంటి ప్రైవేట్ సంస్థలు ముందుకు వచ్చి ప్రజావసరాలను తెలుసుకొని తగిన సేవలు చేయడం వల్ల దేశం త్వరగా అభివృద్ధి చెందుతుందని, ఈ సంస్థ అనేక మందికి ప్రాణ దాతగా నిలుస్తుందనడంలో ఏ సందేహము లేదని ప్రశంసించారు. ఇటువంటి ఎమర్జెన్సీ హాస్పిటల్స్ మన జిల్లాలో ప్రతి మండలంలో స్థాపించాలని కోరారు.

ఎం.ఎల్.ఏ. రాపాక వర ప్రసాద్ మాట్లాడుతూ మల్కిపురం పరిసర ప్రాంతాలలో అనేక మంది కిడ్నీ వ్యాధులతో బాధ పడుతున్నారని, వారికి మల్కిపురం హాస్పిటల్ డయాలిసిస్ సెంటర్ చాలా చేరువలో ఉంటుందని, అమలాపురం వరకు తరచూ వెళ్ళవలసిన అవసరం ఉండదని తెలిపి, అభివృద్ధికి ప్రాతిపదికలైన విద్య మరియు వైద్య రంగాలలో విశేష సేవలు అందిస్తున్న కె.వి.వి.సత్యనారాయణ రాజుకి కృతజ్ఞతలు తెలిపారు.

ఎం.ఎల్.ఏ. ఎం.రామా నాయుడు మాట్లాడుతూ కె.వి.వి.సత్యనారాయణ రాజు తమ ఉదాత్త స్వభావంతో కోవిడ్ మహమ్మారి సమయంలో కిమ్స్ హాస్పిటల్ ద్వారా ఎంతో మంది ప్రాణాలు కాపాడారని, ఎప్పుడు ఈ తరహా యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ వైద్యసేవలు అందించాలనే ఆలోచనతో మన మల్కిపురం లో హాస్పిటల్ స్థాపించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

మెడ్ యునైటెడ్ హాస్పిటల్ ఎం.డి. రవి కిరణ్ వర్మ మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా అత్యవసర వైద్య సేవ నిపుణులను ఈ ఎమర్జెన్సీ హాస్పిటల్స్ లో నియమిచడం ద్వారా అన్ని విధాల అత్యవసర వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడి, తరువాత తగిన చికిత్సకై ఉన్నత స్థాయి హాస్పిటల్స్ కు పంపడం జరుగుతుందని, ఈ ప్రక్రియలో ఆధునిక సాంకేతికత ద్వారా సంబంధిత వైద్య నిపుణుల వీడియో కౌన్సిలింగ్ మరియు పర్యవేక్షణ ఉంటాయని తెలిపారు.



### మెడ్ యునైటెడ్ ఆక్సిడెంట్ అండ్ ఎమర్జెన్సీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి గొల్లపల్లి

అమలాపురం కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం చైతన్య రాజు ఆధ్వర్యంలో మల్కిపురంలో నూతనంగా ప్రారంభించిన మెడ్ యునైటెడ్ ఆక్సిడెంట్ అండ్ ఎమర్జెన్సీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, యువనాయకుడు గొల్లపల్లి శ్రీధర్ పాల్గొని డయాల్సిస్ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైతన్య రాజు మాట్లాడుతూ డయాల్సిస్ సెంటర్ ను మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు సూచన మేరకు ఏర్పాటు చేసినట్లు రాజు అన్నారు. చైతన్య రాజుకి వారి కుమారులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కొల్లాబత్తుల కుమార్, అల్లూరి మోహన్ రాజు, చాగంటి స్వామి, కడలి నాగేశ్వరావు, పితాని సూరిబాబు, రామేశ్వరపు ప్రభాకర్, గుణిశెట్టి వెర్రిబాబు తదితరులు పాల్గొన్నారు.



## గత ప్రభుత్వానికి జగనన్న ప్రభుత్వానికి వ్యత్యాసం తెలుసుకోవాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గత ప్రభుత్వానికి ప్రస్తుతం జగనన్న ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు వ్యత్యాసం తెలుసుకోవాలని గౌరవనీయులు పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త శ్రీ ఎంవివి.. సత్యనారాయణ అన్నారు . ఏ మేరకు స్థానిక జీవీఎంసీ 21వ వార్డు (21086156) సచివాలయం పరిధి పాత సిబిఐ డౌన్ చిన్న వాల్టేర్ సమీపంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు చేపట్టి అనంతరం, వివిధ పథకాలతో కూడిన డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంవివి మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ 100% పూర్తి చేశారని, రానున్న ఎన్నికలలో మరలా ఏపీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు వైసిపి ఇన్చార్జ్ మధుపాడ రవికుమార్, వార్డు పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు సచివాలయ సిబ్బంది కన్వీనర్లు మహిళలు పాల్గొన్నారు.

## వాల్తేరు డివిజన్ రియల్ టైమ్ రిలీఫ్ & రెస్క్యూ ఆపరేషన్‌లను నిర్వహించింది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వాల్తేరు డివిజన్ సింహాచలం రైల్వే స్టేషన్ యార్డ్‌లో రియల్ టైమ్ రిలీఫ్ మరియు రెస్క్యూ ఆపరేషన్‌ల కోసం బుధవారం సమగ్ర మాక్ డ్రిల్‌ను నిర్వహించింది. వివిధ విభాగాలు మరియు బాహ్య ఏజెన్సీల ప్రమేయం అత్యవసర పరిస్థితులను నిర్వహించడం లో సంసిద్ధత మరియు సమన్వయం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది.

డివిజనల్ రైల్వే మేనేజర్, శ్రీ సౌరభ్ ప్రసాద్, కార్యకలాపాలను వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. ఎడిఆర్ఎం (ఆపరేషన్స్) శ్రీ మనోజ్ కుమార్ సాహూ, ఎడిఆర్ఎం (ఇన్‌ఫ్రా) శ్రీ సుధీర్ కుమార్ గుప్తా మరియు సీనియర్ డివిజనల్ సేఫ్టీ ఆఫీసర్ సిద్ధార్థ్ ప్రధాన్ సహాయక చర్యలను పర్యవేక్షించారు. మాక్ డ్రిల్‌లో సింహాచలం యార్డ్‌లో 08854 స్పెషల్‌కు చెందిన మూడు కోచ్‌లు పట్టాలు తప్పిన దృశ్యం ఉంది. వాస్తవిక అత్యవసర పరిస్థితిని అనుకరించేందుకు రియల్-టైమ్ సహాయక చర్యలు నిర్వహించబడ్డాయి. సహాయక చర్యల కోసం మనుషులను, మెటీరియల్‌ను మోహరించారు.

మెకానికల్, క్యారేజ్ & వ్యాగన్, ఆపరేషన్స్, కమర్షియల్, మెడికల్, సెక్యూరిటీ, సిగ్నల్ & టెలికాం, సివిల్ ఇంజనీరింగ్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, ఎలక్ట్రికల్, పర్సనల్, ఫైనాన్స్ మొదలైన వివిధ విభాగాలు చురుకుగా పాల్గొన్నాయి. సివిల్ అడ్మినిస్ట్రేషన్‌తో పాటు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ మరియు అగ్నిమాపక దళ బృందాలు కూడా పాల్గొన్నాయి.

మాక్ డ్రిల్ యొక్క ప్రాథమిక లక్ష్యం విభాగంలో సిబ్బంది మరియు వివిధ విభాగాల యొక్క చురుకుదనం మరియు సంసిద్ధతను అంచనా వేయడం. ఈ వ్యాయామం పాల్గొనే విభాగాల మధ్య కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు సమన్వయాన్ని పరీక్షించడం మరియు మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ సందర్భంగా డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో రైల్వే సిబ్బంది సంసిద్ధతను అంచనా వేయడంలో మాక్ డ్రిల్ యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపారు. ప్రయాణీకులను రక్షించడం, సహాయక చర్యలు నిర్వహించడం మరియు త్వరగా సాధారణ స్థితిని పునరుద్ధరించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు. డ్రిల్ విజయవంతం కావడానికి స్థానిక పరిపాలన, అలాగే మీడియా వారి విస్తృత మద్దతు కోసం డిఆర్ఎం ప్రశంసలు అందుకుంది.

వివిధ శాఖలకు చెందిన సీనియర్ డివిజనల్ అధికారులు మాక్ డ్రిల్‌లో చురుకుగా పాల్గొన్నారు. మాక్ డ్రిల్ అనేది విపత్తు సంసిద్ధత మరియు డివిజన్‌లో ప్రతిస్పందన కోసం ఒక క్రియాశీల విధానం, వాస్తవ అత్యవసర పరిస్థితుల్లో సమన్వయంతో మరియు సమర్థవంతమైన ప్రతిస్పందనను నిర్ధారించడానికి అన్ని విభాగాలు మరియు బాహ్య ఏజెన్సీలను కలిగి ఉంటుంది.

| పంచాంగం | గురువారం 30-11-2023<br>శోభకృత్ నామ సంవత్సరము<br>దక్షిణాయణం శరదృతువు<br>కార్తీక మాసం |
|---|---|
| తిథి | : బ. తదియ ప. 02.07 |
| నక్షత్రం | : ఆరుద్ర ప. 03.30 |
| వర్జ్యం | : తె. 04.17 ల 05.58 |

## పట్టణంలో 50 పడకల ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ప్రజలందరి ఆరోగ్యానికి జగనన్న పెద్దపీట వేస్తున్న తరుణంలో 50పడకల ఆసుపత్రిని ప్రారంభించడం తనకెంతో సంతోషంగా ఉందని నియోజకవర్గ శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు(కన్నబాబు) అన్నారు.బుధవారం నాడు యలమంచిలి పట్టణ మున్సిపాలిటీలో తులసీనగర్ లో సుమారు రూ.3 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన 50పడకల ఆసుపత్రిని యువి రమణమూర్తి రాజు,డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రావణ్, మున్సిపల్ చైర్ పర్సన్ పిళ్ళా రమాకుమారి, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ బోదెపు గోవింద్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొద్దపు ఎర్రయ్యదొరలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టుప్రక్కల గ్రామాలన్నింటికి యలమంచిలి ప్రధాన కేంద్రం కనుక ఇక్కడ ఇప్పటికే ఉన్న ఆసుపత్రి చాలకపోవడంతో 50పడకల ఆసుపత్రి నిర్మించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య, వైద్యంపై అత్యంత ప్రత్యేక శ్రద్ధ చూపించడంతో ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడ చూసినా అటు ప్రభుత్వ పాఠశాలలు, ఇటు ప్రభుత్వ ఆసుపత్రిలు అత్యంత అభివృద్ధి చెందాయన్నారు.ఇటువంటి సంక్షేమ,విద్య,ఆరోగ్యంపై శ్రద్ధ చూపే ముఖ్యమంత్రిని మనం మరలా గెలిపించుకుంటే విద్య,వైద్యానికి ఇతర దేశ, రాష్ట్రాలకి సూచికగా తయారవు తుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు అరేపు గుప్తా,బెజవాడ నాగేశ్వరరావు,మాజీ జెడ్పిటిసి ఆడారి శ్రీధర్, సచివాలయాల కన్వీనర్ కర్రి శివ,కౌన్సిలర్లు పిట్టా సత్తిబాబు,తుంపాల శ్రీను,కో-అప్షన్ సభ్యులు దూది నర్సింహమూర్తి,జిల్లా వైద్యాధికారి, యలమంచిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ సూభాష్,డాక్టర్ నిహారిక, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు

# ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సుకు ముఖ్యమంత్రి శంకుస్థాపన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా రూ.7.57 కోట్ల వ్యయంతో పెదగంట్యాడ ఇండస్ట్రియల్ ఎస్టేట్ పరిధిలో నిర్మించనున్న ఎఫ్.ఎఫ్.సి. (ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సు)కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో పలు పరిశ్రమల ప్రారంభోత్సం, శంకుస్థాపన సందర్భంగా తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బుదవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. రూ.7.57 కోట్ల వ్యయంతో 1.22 ఎకరాల స్థలంలో నిర్మించనున్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సుకు ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అనుమతులు మంజూరు అయ్యాయి.

క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా నిర్మించే సంబంధిత ప్రాజెక్టుకు కేంద్రం 70 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం వ్యయం సమకూర్చనున్నాయి.

స్థానిక కలెక్టరేట్ వీసీ హాలులో ఏర్పాటు చేసిన నమూనా శిలాఫలకాన్ని వర్చ్యువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, పరిశ్రమల శాఖ జీఎం గణపతి, ఐలా కమిషనర్ జయచంద్ర, ఏపీఐఐసీ అధికారులు, పలువురు పారిశ్రామిక వేత్తలు భాగస్వామ్యమయ్యారు.

కాంప్లెక్సు ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులను త్వరితగతిన కల్పించాలని, అన్ని రకాల సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేసి వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున సంబంధిత అధికారులకు సూచించారు. అంతర్గత రోడ్లు, డ్రెయిన్లు, నీటి వసతి, ఇతర సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఎన్నికల వేళ సీఎం జగన్..!

చెప్పుకొచ్చారు. 94 ప్రాజెక్టులు పనులు జరుగుతున్నాయని..మరి కొన్ని ప్రారంభ దశలో ఉన్నాయని చెప్పారు. ఈ నాలుగున్నారేళ్ల కాలంలో 130 భారీ ప్రాజెక్టులు ఏర్పాటు చేసామన్నారు. 69 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వివరించారు. 86 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వగలిగామని చెప్పుకొచ్చారు.

**ఫోన్ కాల్ దూరంలో** : ఎంఎస్ఎంఈ సెక్టార్ లో ఎప్పుడూ చూడని అడుగులు వేశామన్నారు. కొవిడ్ సమయంలోనూ వారికి చేయూత ఇచ్చామని ముఖ్యమంత్రి వివరించారు. 1.88 లక్షల ఎంఎస్ఈలు కొత్తగా వచ్చాయని..12.62 లక్షల ఉద్యోగాలు వీటి ద్వారా వచ్చాయని వివరించారు. పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి కేవలం ఫోన్ కాల్ దూరంలో ఉంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.విజయనగరంలో నువ్వుల ప్రాసెసింగ్ యూనిట్లను సీఎం ప్రారంభించారు. కాకినాడ ప్రింటింగ్ క్లస్టర్, కర్నూలులోని ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో ఏర్పాటు చేసిన సిగాచి ఇండస్ట్రీస్ గ్రీన్ ఫీల్డ్ ఫార్మాస్యూటికల్స్, ధాన్యం ఆధారిత బయో ఇథనాల్ తయారీ యూనిట్‌లను ప్రారంభించారు.

### ఘనంగా వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రారంభం : కలెక్టర్

కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తోన్న 17 పథకాల పట్ల ఐఈసి వాహనం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు.

ఇందులో అర్హులై పథకాలు లబ్ధిపొందనివారు ఈ కార్యక్రమం ద్వారా దరఖాస్తు చేసుకొని లబ్ధిపొందవచ్చని చెప్పారు. లబ్ధిదారులకు ఇదొక సువర్ణవకాశమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోన్న పథకాల పట్ల ప్రజలు అవగాహన పెంపొందించుకొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల సంతృప్తి స్థాయి తెలుసుకునే అవకాశం ఉందని, ఇందులో అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా

వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై రూపొందించిన క్యాలండరును ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఆవిష్కరించిన కలెక్టర్ మన సంకల్పం - వికసిత్ భారత్ ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. అనంతరం వివిధ విభాగాలు ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను కలెక్టర్ తిలకించారు. తదుపరి ఐ.ఈ.సి ద్వారా ప్రధాన మంత్రి ప్రసంగాన్ని తిలకించిన కలెక్టర్ ప్రచార వాహనానికి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నోడల్ అధికారి మరియు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.పోలినాయుడు మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మండలాల్లోని 79 గ్రామ పంచాయతీలలో ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో రెండు పంచాయతీల్లో ఐ.ఈ.సి వాహనం ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాలు నేటి నుండి 40 రోజుల పాటు కొనసాగనున్నాయని తెలిపారు. వీటితో పాటు లబ్ధిదారుల నుండి స్పందన తీసుకోవడం జరుగుతుందని, మిగిలిన లబ్ధిదారులను ఎంపిక చేసి వారు పథకాలు లబ్ధి పొందేలా చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

భీమిలి ఏ.ఎం.సి చైర్మన్ టి.సూర్యనారాయణ, మండల అధ్యక్షురాలు ఎం. శారద ప్రియాంక మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు వాటికి అనుబంధంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ పథకాలను కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా లబ్ధిపొందని వారు పథకాల పట్ల అవగాహన పెంచుకొని, లబ్ధి పొందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పాండ్రంకి శ్రీను, బొట్ట ధనలక్ష్మి, కేంద్ర ప్రభుత్వ అధికారి డా. సబీ మహ్మద్, జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ, డి.ఎల్.డి.ఓ పూర్ణిమాదేవి, ఎం.పి.డి.ఓ, తహశీల్దార్ ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### సుప్రీంలో ఓటుకు నోటు కేసు

ప్రస్తుతం చంద్రబాబు సీఐడీ కేసుల్లో చిక్కుకున్న వేళ ఈ కేసు పరిణామాలు ఆసక్తిగా మారుతున్నాయి.

ఏపీలో సీఐడీ వరుస కేసులతో చంద్రబాబు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇదే సమయంలో ఓటు కు నోటు కేసు సుప్రీంలో విచారణకు వచ్చింది. 2015లో తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఓటుకు నోటు కేసు వెలుగులోకి వచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నిక కోసం టీడీపీకి మద్దతు తెలపాలంటూ.. నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్ మద్దతును రేవంత్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా రూ. 50 లక్షలు ఇచ్చేందుకు ఆయన నివాసానికి వచ్చారనే అభియోగంపై రేవంత్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. స్టీఫెన్‌సన్‌ను రేవంత్ రెడ్డి కలిసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ కేసులో రేవంత్ రెడ్డి కొన్నాళ్ల పాటు జైలు శిక్షను అనుభవించారు, తర్వాత బెయిల్ మీద బయటకు వచ్చారు. అనంతర పరిణామాలతో ఈ కేసు మరుగున పడింది.

ఈ కేసులో వైసీపీ ఎమ్మెల్యే ఆర్కే సుప్రీంకోర్టులో రెండు పిటీషన్లు దాఖలు చేసారు. ఓటుకు కోట్లు కేసు తెలంగాణ ఏసీబీ రిపోర్టులో చంద్రబాబు పేరును 22 సార్లు ప్రస్తావించారని పిటిషన్ లో పేర్కొన్నారు. ఓటు కు నోటు కేసులో చంద్రబాబు పేరు చేర్చాలని తన పిటీషన్ లో న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. చంద్రబాబు నాయుడిని నిందితుడిగా చేర్చడంలో ఏసీబీ విఫలమైందని వివరించారు. కేసు దర్యాప్తును సీబీఐకి బదిలీ చేయాలని మరొక పిటిషన్ దాఖలు చేసారు. ఏసీబీ అసలు నిందితులను పట్టుకోవటంలో విఫలం అయిన కారణంగా ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కోరారు. దీని పైన ఈ రోజు సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. కాగా, సుప్రీం ద్విసభ్య ధర్మాసనం ఈ కేసు తదుపరి విచారణ జనవరి రెండోవారానికి వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది.

### మరో చైనా మహమ్మారి ?

వైరస్ లు మన దేశంపై దాడికి సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ వైరస్ కు సంబంధించిన కేసులు నమోదవుతున్నాయి. దీంతో కేంద్రం అప్రమత్తమైంది. ఆరు రాష్ట్రాలకు తాజాగా హెచ్చరికలు జారీ చేసింది. వాటి లక్షణాలతో పాటు తీసుకోవాల్సిన చర్యల్ని సూచిస్తోంది.

చైనాలో చిన్నారుల్లో శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో భారత్ లోనూ ఆరు రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్ జారీ చేసింది. ఇందులో వైద్య సదుపాయాల సంసిద్ధతను సమీక్షించాలని ఆయా రాష్ట్రాలకు సూచించింది. ఇందులో రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్, ఉత్తరాఖండ్, హర్యానా, తమిళనాడు ఉన్నాయి. కేంద్రం హెచ్చరికలతో ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వాలు శ్వాసకోశ సమస్యలపై వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి సిద్ధంగా ఉండాలని ఆస్పత్రులు, వైద్య సిబ్బందిని ఆదేశించాయి.

దీంతో పాటు సీజనల్ ఫ్లూ పట్ల కూడా పౌరులు అప్రమత్తంగా ఉండాలని కర్ణాటక ఆరోగ్య శాఖ తమ అధికారుల్ని కోరింది. కాలానుగుణ ఫ్లూ యొక్క లక్షణాలు, ప్రమాద కారకాలను ప్రకటించింది. అలాగే ప్రజలు చేయాల్సిన పనులు, చేయకగూడదని పనుల్ని కూడా ప్రకటించింది. దగ్గు లేదా తుమ్మేటప్పుడు నోరు, ముక్కును కప్పుకోవడం, తరచుగా చేతులు కడుక్కోవడం, ముఖాన్ని తాకకుండా ఉండటం, రద్దీ ప్రదేశాలలో మాస్కలను ఉపయోగించడం వంటివి ఇందులో ఉన్నాయి.

అటు రాజస్థాన్ ఆరోగ్య శాఖ జారీ చేసిన సూచనల్లో పరిస్థితి ప్రస్తుతం ఆందోళనకరంగా లేదని, అయితే వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరింది. అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించాలని, పీడియాట్రిక్ యూనిట్లు, మెడిసిన్ విభాగాల్లో తగిన ఏర్పాట్లు చేయాలని పేర్కొంది. గుజరాత్‌లోనూ కోవిడ్ -19 మహమ్మారి సమయంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను చైనా పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ముందుజాగ్రత్త చర్యగా బలోపేతం చేస్తున్నారు.

ఉత్తరాఖండ్, హర్యానా, తమిళనాడులోలోనూ ప్రభుత్వాలు తమ ఆరోగ్ శాఖల్ని, అధికారుల్ని అలర్ట్ చేస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్ని కూడా ఎలాంటి అత్యవసర పరిస్థితిని అయినా తట్టుకునేందుకు సిద్ధంగా ఉండాలని కోరుతున్నాయి.

ఏదైనా అత్యవసర పరిస్థితి వస్తే ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉండాలన్న కేంద్రం సూచనలకు అనుగుణంగా అలర్ట్ లు జారీ చేస్తున్నాయి. ముఖ్యంగా కోవిడ్ సమయంలో చేపట్టిన చర్యల తరహాలో ఏర్పాట్లు ఉండాలని కోరుతున్నాయి.

### ఇక ఏపీపై పవన్ ఫోకస్

ఏపీ ఎన్నికలకు జనసేన శ్రేణుల్ని సన్నద్ధం చేసేందుకు, అలాగే టీడీపీతో క్షేత్రస్థాయిలో సమన్వయం మరింత పెంచేందుకు వీలుగా చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించేందుకు జనసేన విస్తృత స్థాయి భేటీ నిర్వహించాలని పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. ఈ మేరకు ఎల్లుండి మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్.. పార్టీ నేతలతో జనసేన విస్తృత స్థాయి భేటీ నిర్వహిస్తారు. ఇందులో భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకుని ప్రకటించే అవకాశముంది.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ డిసెంబర్ 1వ తేదీన మంగళగిరిలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తారు. ఆ రోజు మధ్యాహ్నం 3గం.కు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ సమావేశం ప్రారంభమవుతుందని జనసేన వర్గాలు తెలిపాయి. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబుతో పాటు ఇతర కీలక నేతలు ఇందులో పాల్గొంటారు.

జనసేన విస్తృత స్థాయి భేటీలో పార్టీ పిఏసీ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, జిల్లా, నగర అధ్యక్షులు, నియోజకవర్గాల బాధ్యులు, అనుబంధ విభాగాల చైర్మన్లు, వీర మహిళా విభాగం ప్రాంతీయ సమన్వయకర్తలు, అధికార ప్రతినిధులు విస్తృత స్థాయి సమావేశంల్లో పాల్గొంటారని పార్టీ ఓ ప్రకటనలో తెలిపింది. ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే అంశంపై పవన్ నేతలకు దిశానిర్దేశం చేస్తారు. జనసేన -టీడీపీ క్షేత్ర స్థాయిలో సమన్వయంతో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఓటర్ల జాబితాలు పరిశీలన తదితర విషయాలపై చర్చిస్తారు.

### విశాఖలో గంజాయి రవాణా చేసేది కొరియర్ బాయ్ లే

అలాంటి వారిపై నిఘా పెట్టామని చెప్పిన సిపి, ప్రస్తుతం రవాణాకి పాల్పడుతున్నవారు పరారీలో ఉన్నారని వివరించారు. నగరంలోని ఏ కొరియర్ కంపెనీ అయినా నిబంధనలు అతిక్రమించి ఇలాంటి చట్ట వ్యతిరేక, నిషేధిత గంజాయిని రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంలో ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని, మొహమాటం లేకుండా లోపలేస్తామని ఘాటుగా హెచ్చరించారు. ప్రస్తుతం అనుమానితులపై నిఘాపెట్టామని, నగరం మొత్తం వారి కోసం జల్లెడ పడుతున్నట్టు ఆయన వివరించారు. ప్రస్తుతం గంజాయి స్వాధీనం చేసుకున్న ఇంటిలో వున్న వ్యక్తులు పలు రాష్ట్రాలు, ఇతర దేశాలకు కూడా ఇక్కడి నుంచే ఏడాదిన్న కాలంగా గంజాయి సరఫరా చేస్తున్నట్టు సమాచారం ఉందని తెలియజేశారు. మరికొన్ని ప్రాంతాల్లో కూడా గంజాయి గంజాయి రవాణా అవుతున్నట్టు సమాచారం వచ్చిందని అక్కడ కూడా ప్రత్యేక బృందాలు దాడులు నిర్వహిస్తాయని చెప్పారు. నగరంలో ప్రజలు అద్దెకి ఇళ్లు ఇచ్చేవారు అద్దెకి దిగేవారి వివరాలను పూర్తిగా కనుక్కున్న తరువాత మాత్రమే ఇళ్లు అద్దెకి ఇవ్వాలన్నారు. ఈ దాడుల్లో టూటౌన్ పోలీసులు పాల్గొన్నారు.

# విశాఖ సమాచారమ్

గురువారం 30-11-2023


## భారత్‌లో మ్యూజిక్ థెరపీ...

శరీరం నలతగా ఉంటే ఒక మాత్ర, మనసు కలత గా ఉంటే ఒక మాత్ర ఇదీ ఆధునికుల వరుస. చివరికి శరీరం ఒక మందుల బీరువా అవుతోంది. నిజానికి ఇవేవీ లేకుండానే శరీరాన్నీ, మనసునూ ఆరోగ్యంగా ఉంచే మార్గాలు కూడా ఉన్నాయి.

వాటిలో సంగీతం వినడం అత్యంత ప్రధానమైనది. సంగీతం ఆరోగ్యాన్నీ, గొప్ప జీవచ్చైతన్యాన్నీ ప్రసాదిస్తుంది. అందుకే సమయం లేదంటూ దాటేయకుండా రోజూ కాసేపు సంగీతం వినడానికి వెచ్చించ మంటున్నారు నిపుణులు.

జీవన ప్రవాహంలో ప్రతి హృదయం ఎంతో కొంత అలజడికి లోనవుతూనే ఉంటుంది. సరిగ్గా అదే సమయంలో సమస్యల గురించి విశ్లేషణలకు దిగితే అన్నీ అయోమయపు సమాధానాలే వస్తాయి. అసలే అలజడి మనసు. ఆ స్థితిలో వచ్చే విశ్లేషణలు సాలోచనగా ఎలా ఉంటాయి? అందుకు మనసును ముందుగా అలజడి కి అతీతంగా ఒక భావాతీత స్థితికి చేర్చాలి. అప్పుడే మనసు కాస్త కుదుట పడుతుంది. కుదుర్కైన ఆలోచనలు చేస్తుంది. మనసును ఆ భావాతీత స్థితికి చేర్చడానికి సంగీతాన్ని వినడానికి మించిన మార్గం లేదు.

దైనందిన జీవితపు ఆందోళనల నుంచి ఒక అలౌకిక అనందంలోకి తీసుకు వెళ్లే గొప్ప ఔషధమే సంగీతంలోని విశిష్టత. తాము ఆ ధ్యాన స్థితికి ఎలా చేరుకుంటున్నామనే విషయం తెలియకుండానే ఆ స్థితి వచ్చేస్తుంది. దాంతో మనసును ఎప్పటినుంచో నులిమేస్తున్న ప్రతికూల భావాలన్నీ ఇగిరిపోతాయి. గుండె ను పిండేస్తున్న భావ కాలుష్యాలన్నీ పక్కకు జారిపోతాయి. అప్పుడు సహజంగానే ఒక నిశ్చలమైన మానసిక స్థితి ఏర్పడుతుంది. ఆ తరువాత మనసులో ఒక రసాయన సమతుల్యత ఏర్పడుతుంది. ఫలితంగా అప్పటి వరకూ లేని ఒక సౌమ్యత, సరళత వారి అంతరంగంలో చోటుచేసుకుంటాయి. భావ వ్యక్తీకరణలో మునుపటి పరుషత్వమంతా పోయి అన్ని దశల్లోనూ మృదువుగామాట్లాడటం మొదలవుతుంది

మన భారతీయ శాస్త్రీయ సంగీత రాగాలకు చికిత్సాపరమైన గుణాలున్నాయని వేదాలు చెబుతున్నాయి. ప్రాచీనకాలం నుంచే సంగీతాన్ని చికిత్సాపరమైన సాధనంగా మన పూర్వీకులు ఉపయోగించారు. భారతదేశంలో సంగీతం ఒక యోగా పద్ధతి. శ్రావ్యతకు ఆధారం రాగం. భారతీయ సంగీతానికి శ్రావ్యతే మౌ లిక స్వరం. కేంద్ర నాడీ మండలానికి సంబంధించిన ఎన్నో వ్యాధులు మాన్పడంలో వివిధ రాగాలు ఎంతో ప్రభావవంతమైనవని వెల్లడైంది. సంగీతాన్ని ఒక చికిత్సగా వినియోగించే ముందు ఏ విధమైన సంగీతం వాడాలో నిర్ధారించుకోవాలి. సంగీతం మౌలిక గుణగణా లను సరిగా వినియోగించడం, స్వరం సవ్యం గా పలకడంపై సంగీత చికిత్స భావన ఆధారపడివుంది. ఒక్కో రాగం వైవిధ్యం అనూహ్యమైంది. కనుక ఒక నిర్ణీత వ్యాధికి ఒక నిర్దిష్టమైన రాగం పనిచేస్తుందని చెబుతారు. మ్యూజిక్ థెరపీ అన్న మాట ప్రపంచవ్యాప్తంగా ఉన్న పద్ధతికి వర్తిస్తుంది.

ఉదయాన్నే సంగీతం వినడం గొప్ప థెరపీ. నిద్రలేవగానే సంగీతం వినడం వల్ల ఒక మంచి మూడ్ క్రియేట్ అవుతుంది. అది రోజంతా కొనసాగుతుంది. దైనందిన జీవితంలో అనుక్షణం చైతన్య వంతంగా ఉండడానికి ఇది దోహదం చేస్తుంది.

## జగనన్న కాలనీలలో గృహనిర్మాణాలను మమ్మరం చేయాలి:జిల్లా కలెక్టర్



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** మెగా కంప్లిషన్ డ్రైవ్ క్రింద జిల్లాలో రానున్న రెండు నెలల్లో జగనన్న కాలనీలలో గృహనిర్మాణాలను మమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు.

బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమీషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాల అమలు ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చే ఫిబ్రవరి నెల రెండవ వారంలో మరో విడత సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహించనున్నామని, ఇందులో సుమారు 15 వేల మంది లబ్దిదారులు నూతన గృహప్రవేశం చేసేందుకుగాను డిశంబరు, జనవరి నెలల్లో జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలను మమ్మరం చేయాలని మండల అధికారులు, మున్సిపల్ కమీషనర్లను కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు అవసరమైన నిర్మాణ సామాగ్రి సేకరణ , లబ్దిదారులకు రుణ సహాయం కల్పన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, బేస్ మెంట్ స్థాయిలో ఉన్న ఇళ్లన్నిటి నిర్మాణాన్ని స్పెషల్ డ్రైవ్ గా చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాల నిర్వహణకు అన్ని సచివాలయాల పరిధిలో క్రీడాకారుల నమోదు, క్రీడా స్థలాల ఎంపిక, క్రీడా సామగ్రి కిట్ల సరఫరా అంశాలను సత్వరం పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాధాన్యతా భవనాలన్నిటి త్వరితగతిన పూర్తి చేసి వినియోగం లోకి తేవాలన్నారు. జిల్లాలో ఆరోగ్యశ్రీ లబ్దిదారుల ఈకేవైసి, కార్డుల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, హౌసింగ్ పిడి వై.శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

## ఈవిఎంల ద్వారా ఓటు వేసే విధానంపై ఓటర్లకు అవగాహన

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో డిశంబరు ఒకటవ తేదీ నుండి అన్ని పోలింగ్ లోకేషన్లలో ఈవిఎంల ద్వారా ఓటు వేసే విధానంపై ఓటర్లకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా తెలిపారు.

బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, డిఆర్ఓ కె.శ్రీధరరెడ్డి సమావేశం నిర్వహించి ఓటరు జాబితాల సంక్షిప్త సవరణ- 2024 కార్యక్రమం క్రింద ఓటర్ల నమోదు, జాబితాల స్వచ్ఛీకరణ, ఓటరు అవగాహన కార్యక్రమాలపై వివరించారు. సమావేశంలో జిల్లాలో ఇప్పటి వరకూ అందిన ఫారమ్-6,7,8 ధరఖాస్తుల పరిశీలన, పరిష్కార ప్రగతిని రాజకీయ పార్టీల ప్రతినిధులకు డిఆర్ఓ శ్రీధరరెడ్డి వివరించారు. అలాగే ఓటరు జాబితాల స్వచ్ఛీకరణ క్రింద రాజకీయ పార్టీలు తెలిపిన అంశాలపై చేపట్టిన చర్యలను ఆయన వివరించారు. జిల్లాలో 18 ఏళ్లు వయసు నిండి కొత్తగా ఓటు హక్కుకు అర్హత పొందిన యువతను ఓటర్లుగా నమోదుకు చైతన్యపరస్తూ చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల తో ఓటు నమోదు చేసే విధానంపై జిల్లాలోని అన్ని పోలింగ్ లోకేషన్లలో ఓటరు అవగాహనా కార్యక్రమాల నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలను ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఇందుకు జిల్లాకు అదనంగా కేటాయించిన 10 శాతం ఈవియం యంత్రాలపై, ప్రత్యేక సంచార వాహనాలు అన్ని నియోజకవర్గాలలోని పోలింగ్ లోకేషన్ల పర్యటించి ఈ అవగాహన కార్యక్రమాలను డిశంబరు 1వ తేదీ నుండి ఎన్నికల షెడ్యూల్ విడుదల వరకూ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. వీటితో పాటు జిల్లా, నియోజక వర్గ కేంద్రాలలో ఈవియం డెమోన్ స్ట్రేషన్ సెంటర్లు కూడా నిర్వహిస్తామన్నారు. ఈవియంలతో ఓటు వేసే విధానం తెలుసుకోగోరు ఓటర్లు అందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చునని తెలిపారు.

ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు అర్.వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్ సిపి), గదుల సాయిబాబా (టిడిపి), చోడిశెట్టి రమేష్ (బిజెపి), ఆకుల వెంకటరమణ (ఐ.ఎన్.సి), ఎస్ అప్పారావు (బిఎస్పి), కె.కృష్ణమోహన్ (ఆప్), ఎన్నికల విభాగం డిటిలు యం. జగన్నాధం, రామ్ కుమార్ పాల్గొన్నారు.

## పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కు భారీ ఊరట

### అవినీతి కేసుల్లో నిర్దోషిగా ప్రకటించిన హైకోర్టు



పాకిస్థాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కు భారీ ఊరట లభించింది. రెండు కేసుల్లో ఆయనను నిర్దోషిగా పేర్కొంటూ ఇస్లామాబాద్ హైకోర్టు తీర్పు వెలువరించింది.

2018లో ఈ రెండు కేసుల్లో నవాజ్ షరీఫ్ ను అవినీతి నిరోధక కోర్టు దోషిగా పేర్కొంది. అవెన్ ఫీల్డ్ స్థిరాస్తుల కేసులో 10 ఏళ్ల జైలు శిక్ష విధించిన న్యాయస్థానం, అల్ అజీజియా ఉక్కు పరిశ్రమ కేసులో ఏడేళ్ల జైలు శిక్ష విధించింది.

అయితే, అనారోగ్యానికి చికిత్స చేయించుకోవాలంటూ 2019లో లండన్ వెళ్లిన నవాజ్ షరీఫ్ అక్కడే ఉండిపోయారు. నాలుగేళ్ల పాటు లండన్ లో ప్రవాసం గడిపిన ఆయన స్వయం ప్రకటిత ప్రవాసం నుంచి ఇటీవలే బయటికి వచ్చారు. అక్టోబరులో పాక్ గడ్డపై అడుగుపెట్టారు.

త్వరలో పాకిస్థాన్ లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆయన రాక ప్రాధాన్యం సంతరించుకుంది. షరీఫ్ తిరిగి రావడంతో ఆయన సొంత పార్టీ పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ (పీఎంఎల్-ఎన్)లో ఉత్సాహం వెల్లివిరుస్తోంది. ఇప్పుడు కోర్టు ఆయన కు క్లీన్ చిట్ ఇవ్వడంతో పీఎంఎల్-ఎన్ నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.

## కృష్ణాపురంలో వై ఏపీ నీడ్స్ జగన్



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** అంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడ యలమంచిలి మండలం కృష్ణాపురం సచివాలయ పరిధిలో ఎంపీపీ బోదెపు గోవింద్ ఆధ్వర్యంలో అంధ్రాకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించి,వైసీపీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలో 99శాతం హామీలు నెరవేర్చారని,ఏ విధంగా అభివృద్ధి చేశారో నాడు నేడు ప్రశ్న పుస్తకం ద్వారా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి దీపిక,గ్రామ సర్పంచ్ వగ్రీ నూకినాయుడు(గాంధీ ), సేనాపతి రాము, సచివాలయం కన్వీనర్ పిన్నమరాజు రఘురామరాజు, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ కొల్లు త్రినాథ్, కో ఆప్షన్ మెంబర్ సిద్ధ నూకేశ్వరావు,కొత్త నాయకులు మగ్రి రాజు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జే.కే.సి. అర్జీలు వేగంగా పరిష్కరించాలి



**అనకాపల్లి (కే.కోటపాడు), (విశాఖ సమాచారమ్):** జేకేసి అర్జీలను వేగంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి అధికారులను ఆదేశించారు. బుధవారం కే కోటపాడు లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్జీల సమాధానాలు వివరంగా ఇవ్వాలన్నారు. నియమిత సమయంలోగా సమాధానం ఇవ్వాలన్నారు. ఆమెతో పాటు అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, కె ఆర్ సి సి ప్రత్యేక ఉప కలెక్టర్ డాక్టర్ ఏ. మహేష్, డ్రామా పిడి ఈ సందీప్ ప్రజలనుండి వినతులు స్వీకరించారు. ఈరోజు జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి 153 అర్జీలు దాఖలయ్యాయి. వీటిలో ఎక్కువగా రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్ శాఖలకు వచ్చాయి.

## జపాన్ సముద్రంలో కుప్పకూలిన అమెరికా యుద్ధ విమానం



అమెరికాకు చెందిన యుద్ధ విమానం జపాన్ సముద్రంలో కుప్పకూలింది. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2.47 గంటలకు విమానం కూలిపోయినట్టు అక్కడున్న మత్స్యకారులు గుర్తించారు. వెంటనే కోస్ట్ గార్డ్స్ కు సమాచారం అందించారు. జపాన్ లోని యకుషిమా దీవి సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు అక్కడకు చేరుకున్నాయి. విమానం కుప్పకూలిన విషయాన్ని కోస్ట్ గార్డ్స్ ధ్రువీకరించారు. మరోవైపు విమానం ఎడమ ఇంజన్ మండిపోతూ సముద్రంలో పడిపోయిందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంపై అమెరికా డిఫెన్స్ అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. మరోవైపు విమానంలో ఉన్న వారి క్షేమ సమాచారం తెలియరాలేదు.




# భీమ లింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంవీఆర్





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** బుచ్చయ్యపేట మండలం పి భీమవరం లో భీమలింగేశ్వర స్వామినీ బుధవారం ప్రముఖ వాణిజ్య వేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవీఆర్), ఆయన తనయుడు ముత్యాల సతీష్ లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఎం వి ఆర్ , సతీష్ లకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.ఎం.వి.ఆర్ చేతుల మీదుగా, భీమలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు, ఆలయ కమిటీ ఎం.వి.ఆర్, తనయుడు సతీష్ బాబుకి చిరు సత్కారం చేశారు,అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని , ఎం.వి.ఆర్ , సతీష్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు,, ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు యువసేన సభ్యులు సంజు టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణ పనుల భూమి పూజ చేసిన కార్పొరేటర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక వేల్పుల వీధి శ్రీ సీతారామ కళ్యాణ మండపం పక్కన ఉన్న వంతెన నిర్మాణ పనులకు వార్డు కార్పొరేటర్ జాజుల ప్రసన్నలక్ష్మి రమేష్ బుధవారం భూమి పూజ చేశారు. మంత్రి గుడివాడ అమర్ నాథ్ చొరవతో మంజూరైన 38లక్షల రూపాయలతో వంతెన నిర్మాణం చేస్తున్నట్టు కార్పొరేటర్ ప్రసన్న లక్ష్మి తెలిపారు . కార్పొరేటర్ మాట్లాడుతూ మంత్రి అమర్ నాథ్ సహకారంతో ఎన్నో ఏళ్ళు గా శిధిలావస్థకు చేరుకున్న వంతెనను 38 లక్షల రూపాయలతో నిర్మిస్తున్నట్టు తెలిపారు. అలాగే ఈ వీధిలో ఉన్న రోడ్లు, డ్రెయినేజీ, బోర్లు, సెంటర్ లైటింగ్ ఫోల్స్ కూడా అమర్ నాథ్ సహకారంతో అభివృద్ధి చేయడం జరిగిందని, అందుకు మంత్రి అమర్నాథ్కు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేస్తున్నానని అన్నారు.

ఈ కార్యక్రమం లో జీవీయంసీ అధికారి ఏఈ సుమిత్ర , వైఎస్ఆర్ సీపీ నాయకులు ఉగ్గిన అప్పారావు, బొండా శంకరరావు, మద్దాల రమణబాబు, వెల్పుల గణేష్, బొండా వాసు, కొంకి శ్రీరామ్మూర్తి, బుద్ధ ఎస్కర్, నడిశెట్టి మదు, కారుకుండి కన్నబాబు, కోణ ఉమ, పేఖూరి కళ్యాణ్, మేడిశెట్టి గణేష్, గ్రామ పెద్దలు వాకాడ బాబు, గరికి వెంకటరావు,మద్దాల ఈశ్వరరావు, వాలెంటీర్లుతదితరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా బీసీ కుల గణన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైసీపీ ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాలు కాలం గడిపిన తర్వాత బీసీలపై ఉత్తుత్తి ప్రేమతో బీసీ కుల గణన బీసీల కులాల వారీగా గణనను అనకాపల్లి జిల్లాలో వాలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బందితో నిర్వహించే విధంగా చేస్తున్న ఏర్పాట్లు తూ తూ మంత్రంగా ఉన్నాయే తప్ప శాస్త్రీయంగా లేవని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డి ప్రభుత్వంపై ఘాటుగా విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సేకరించి వివరాలను పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తుందా లేదన్న అంశంపై కూడా స్పష్టత లేదని, విద్యా ఉద్యోగాలలో, పరిపాలన, ఆర్థిక అంశాలలో తమకు దక్కవలసిన వాటా దక్కడం లేదని భావంతో బీసీ కులాల జనాభాను లెక్కించాలని డిమాండ్ చేస్తున్నారని నాగ జగదీష్ తెలిపారు. ప్రస్తుతం బీసీ కులాల జనాభా వివరాలు సేకరిస్తున్నందున ఆయా వివరాలు రాష్ట్రాలకే పరిమితం అవుతుందని, ఉదాహరణకు బీసీ కులాలకు వివిధ రాష్ట్రాల్లో మండల కమిషన్ నివేదిక రాకముందు నుంచే విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు అయ్యాయని, కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం బీసీ రిజర్వేషన్లను అమలు చేయడం లేదని, మండల కమిషన్ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన తర్వాత మాత్రమే దేశవ్యాప్తంగా బీసీ కులాలకు రిజర్వేషన్ అమలు అయ్యాయని నాగ జగదీష్ అన్నారు. అందువలన రాష్ట్రాలు సేకరించిన బీసీ కులాల జనాభా వివరాలను కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదిస్తామని ప్రకటన చేయించాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంమొక్కుబడిగా బీసీ కులాల జనాభా వివరాలు సేకరించడం కాకుండా శాస్త్రీయంగా సేకరించాలని, ప్రభుత్వం సేకరించే బీసీ కులాల జనాభా వివరాలను కేంద్ర ప్రభుత్వం తో పాటు కేంద్ర ఎన్నికల సంఘం గుర్తిస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ఎన్నికల సంఘం నిర్దిష్టమైన ప్రకటన చేయాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గిరజాల లక్ష్మణరావు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి మల్ల లోవ కృష్ణ జిల్లా కార్యదర్శి మల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి నుంచి తిరుమలకు పాదయాత్ర చేపట్టిన భక్తులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కలియుగ దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనానికి దాడి నాయుడు, పిల్లి సూర్యనారాయణ, వేగి సూర్యనారాయణ, యల్లపు రమణాజీ, ఎన్.నాగేశ్వరరావు, వేగి కోటేశ్వరరావు, బుద్ద సత్యనారాయణ, మళ్ల త్రినాధ్ ఇలా 8 మంది భక్తులు పాదయాత్ర ద్వారా బుధవారం అనకాపల్లి నుంచి తిరుమలకు బయలు దేరారు. ఈ మేరకు గవరపాలెం గంగిరేవు చెట్టు వద్ద నుంచి బయలుదేరిన భక్తుల పాదయాత్రను వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ ఈ ప్రాంతం నుంచి ఎనిమిది మంది భక్తులు సోమవారం శ్రీ వెంకటేశ్వరస్వామివారి మాలధారణ చేసి బుధవారం పాదయాత్ర ద్వారా తిరుమల శ్రీవారిని దర్శించుకొనేందుకు బయలుదేరడం శుభసూచకమన్నారు. తిరుమల శ్రీ వెంకటేశ్వరుస్వామి వారిని దర్శించుకొనేందు కు సుదీర్ఘ కాలం పాదయాత్ర చేస్తూ వారికోసమే కాకుండా హిందూ మత ప్రచారంలో భాగంగా ఈ యాత్ర చేపట్టడం ఆనందాయకమన్నారు. ఇక్కడ నుంచి వెళ్లడానికి సుమారు 25 రోజులు పడుతుందని, వచ్చే వైకుంఠ ఏకాదశి రోజున శ్రీవారి దర్శనం కలిగేలా ప్రణాళిక రూపొందించుకున్నారని, తప్పకుండా భక్తుల కష్టానికి పూర్తిస్థాయి స్వామివారి దర్శనం, ఆశీస్సులు ఉండాలని, తగిన ఫలితం దక్కాలని ఆకాంక్షిస్తున్నామని, కాలినడకన కిలోమీటర్ల మేర వెళ్లే భక్తులకు దారి పొడవునా హిందూ మతస్తులు వీరిని ఆశీర్వదించి, ప్రోత్సహించాలని రత్నాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీసౌజన్య రాంబాబు, 80వ వార్డు వైసీపీ ఇన్ఛార్జి కొణతాల భాస్కరరావు, కర్రి వీరవెంకట నూక అప్పారావు, పీఎస్కే నాయుడు, మళ్ల రామచంద్రరావు, కోరిబిల్లి ఆరుద్ర, కర్రి రుద్రునాయుడు, ఉమా, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీ గృహ నిర్మాణాలు వేగవంతం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో జగనన్న కాలనీ గృహ నిర్మాణాలు మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని గృహ నిర్మాణాలపై ఆయన, నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి దివాన్ మైదీన్ తో కలిసి సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న కాలనీలలో విద్యుత్తు, నీటి సరఫరా, భూమికి చదును చేయడం, రోడ్లు లేకపోవడం మొదలైన కారణాల వల్ల ఎక్కడైనా గృహ నిర్మాణాలు నిలిచిపోయినట్లయితే వెంటనే తనకు తెలియజేయాలన్నారు. ప్రణాళిక ప్రకారం గృహ నిర్మాణాలు వేగంగా పూర్తి చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. సమస్య లను వెంటనే పై అధికారులకు తెలియజేయాలన్నారు.

ప్రత్యేక అధికారులు క్షుణ్ణంగా పరిశీలన చేసి కారణాలను తెలియజేయాలన్నారు. హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి దివాన్ మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణ పనులు బాగున్నాయని, మరింత వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. చెల్లింపులు ఎక్కువ కాలం పెండింగ్ ఉండకుండా తనకు తెలియజేయాలన్నారు. అవసరమైన ఇసుక సిమెంటు ఇతర నిర్మాణ సామాగ్రి పై అధికారులకు తెలియజేయాలన్నారు. ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు చిన్ని కృష్ణ, జయరాం,పిడి హౌసింగ్ కె.రమామణి, ఆర్డబ్ల్యూఎస్, పి.ఆర్. ఈఈలు, జిల్లాలోని హౌసింగ్ శాఖ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ నెలాఖరుకు అందుబాటులోకి ఇంక్యుబేషన్ సెంటర్




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో కేంద్ర నిధులు 3. 8 కోట్లతో పిఎం ఎఫ్ఎంఈ పథకంలో భాగంగా అనకాపల్లి ఆర్ ఏ ఆర్ ఎస్ లో నిర్మాణం జరుగుతున్న బెల్లం, పనస, చిరుధాన్యాల ఉప ఉత్పత్తుల ఇంక్యుబేషన్ సెంటర్ నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులతో కలిసి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతి పరిశీలించారు.డిసెంబర్ నెలాఖరు నాటికి నిర్మాణం పూర్తి అవుతుందని, సంబంధిత మిషనరీ కూడా వచ్చే నెల ఆఖరునాటికి అందుబాటులోనికి వస్తాయని అధికారులు తెలిపారు. పార్లమెంట్ సభ్యురాలు సత్యవతి అమ్మ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలోఇది ఒక సరికొత్త అధ్యాయం నకు శ్రీకారం చుడుతుందని తన హర్షాన్ని వ్యక్తం చేశారు.

## ఇంటర్ విద్యార్థినిపై లైంగిక దాడి

### కేసు నమోదు చేసిన ద్వారకా పోలీసులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇంటర్ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై ద్వారకా పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. రామాటాకీస్ రోడ్డులో ఉన్న సంజీవి జూనియర్ కళాశాల లో ఓ బాలిక ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది అదే కళాశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్గా పని చేస్తున్న వెంకట నాయుడు అనే వ్యక్తి సదరు బాలికకు ఇన్స్టాగ్రామ్ ద్వారా పరిచయం చేసుకున్నాడు అనంతరం ఆమెకు నగ్నంగా ఉన్న వీడియోస్ ఫొటోల్నీ తరచూ పంపించి అసభ్యంగా ప్రవర్తించే వాడు దీంతో బాలిక ఈ విషయాన్ని ఆమె తన తల్లిదండ్రుల దృష్టికి తీసుకు వెళ్లింది మంగళవారం వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితుడిపై ఐపీసీ 323, 354ఏ, 509,11రెడ్‌విత్12, 21సెక్షన్లు నమోదు చేశారు ప్రస్తుతం పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది ఇదిలా ఉంటే అదే కళాశాలలో పని చేస్తున్న మరో వ్యక్తి కూడా బాలికను వేధించే వాడని అనుమానిస్తున్నారు ఈ విషయాన్ని పోలీసులు ఇంకా ధృవీకరించలేదు.

## ఐ కె గుజ్రాల్ వర్ధంతి (నవంబర్ 30)



భారతదేశ మాజీ ప్రధాని ఐ కె.గుజ్రాల్ 1919 డిసెంబర్ 4న పంజాబ్లో జన్మించారు. పదకొండేళ్ళ వయసులో స్వాతంత్రోద్యమంలో పాల్గొని అరెస్ట్ కాబడి దెబ్బలు తిన్నారు . 1942 లో క్విట్ ఇండియా ఉద్యమంలో జైల్ పాలయ్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో పనిచేస్తూ 1967 -76 మధ్య కాలంలో కేబినెట్ ర్యాంకుతో సోవియట్ రష్యా భారత రాయబారిగా పనిచేసారు . భారత రాజకీయాలలో సంచాలనాత్మకమైన సమయమైన జూన్ 1975 లో గుజ్రాల్ , ఇందిరాగాంధీ మంత్రివర్గంలో సమాచార మరియు ప్రసారాల శాఖ మంత్రిగా పనిచేశారు. 1980 లో వీరు కాంగ్రెస్ పార్టీని వీడారు . వీరు 1989 లో జలంధర్ నుండి లోక్ సభకు ఎన్నికైనారు. వి పి సింగ్ మంత్రివర్గంలో విదేశాంగమంత్రిగా పనిచేసారు .1989 -90 , 1996-97 లలో విదేశాంగ మంత్రిగా భారత ప్రతిష్టను ఇనుమడింపచేశారు. వి.పి.సింగ్ ఆధ్వర్యంలో జనతాదళ్ పార్టీ లో ప్రముఖ పాత్ర నిర్వహించారు. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో దేవేగౌడ తర్వాత 1997 ఏప్రిల్ 21 న భారత 12 వ ప్రధాని పీఠం ఎక్కారు . 1998 మార్చి 19 వరకు ఆ పదవిని నిర్వహించారు . గుజ్రాల్ సతీమణి షీలా గుజ్రాల్ పంజాబీ , హిందీ , ఆంగ్ల తదితర భాషల్లో అనేక రచనలు చేశారు . గుజ్రాల్ సోదరుడు సతీష్ గుజ్రాల్ ప్రముఖ చిత్రకారుడు .గుజ్రాల్ 2012 నవంబర్ 30 న ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో గుర్గావ్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు .

డా . జె వి ప్రమోద్ కుమార్
పైడిమెట్ట 9490833108

# ఫోన్ కాల్ తో పారిశ్రామిక వేత్తల సమస్యల పరిష్కారం



విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వం చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు అత్యధిక ప్రోత్సాహాన్నిస్తుందని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి స్పష్టంచేశారు. జిల్లా కలెక్టర్లు ప్రభుత్వం యీ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను తెలుసుకొని పారిశ్రామిక వేత్తలకు అందుబాటులో వుంటూ వారి సమస్యలు వెనువెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పారిశ్రామిక వేత్తలు ఎలాంటి సమస్య వున్నా ఒక ఫోన్కాల్ చేస్తే వాటిని పరిష్కరించే పరిస్థితి ఏర్పడాలన్నారు. రాష్ట్రంలో ఆహారశుద్ధి పరిశ్రమల ఏర్పాటుకు వర్చ్యువల్గా ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసిన అనంతరం ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తలతో స్నేహపూర్వక వాతావరణం కొనసాగిస్తూ వాటిని ప్రోత్సహించేలా వుండాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో వచ్చే ఫిబ్రవరిలో పరిశ్రమలకు ప్రభుత్వం మంజూరు చేయాల్సిన రాయితీల విడుదలకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర స్థాయి పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు.

ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఏర్పాటైన ఆహారశుద్ధి(ఫుడ్ ప్రాసెసింగ్) పరిశ్రమలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చ్యువల్గా ప్రారంభించారు. దీనిలో భాగంగా విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం కోనాడలో బ్లూఫిన్ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో రూ.13 కోట్లతో ఏర్పాటు చేస్తున్న నూడిల్స్, పాస్తా, సేమియా, పొటాటో చిప్స్, చిరుధాన్యాల ఆధారిత ఆహార ఉత్పత్తులు తయారచేసే పరిశ్రమకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటు ద్వారా 45 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించడంతో పాటు చిరుధాన్యాలు పండించే వంద మంది యీ ప్రాంత రైతులకు కూడా పరిశ్రమ ద్వారా ప్రయోజనం కలుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి వెల్లడించారు.

ఎల్.కోట మండలం రేగ గ్రామంలో జైకిసాన్ రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో రూ.2.50 కోట్లతో ఏర్పాటు చేసిన నువ్వులతో ఆహార ఉత్పత్తులు రూపొందించే ఆహారశుద్ధి ప్లాంట్కు ముఖ్యమంత్రి వర్చ్యువల్గా శంకుస్థాపన చేశారు. నువ్వుల నూనెతో పాటు, చిక్కీలు తయారుచేసి అందించే విధంగా యీ ప్లాంట్ను ఏర్పాటు చేశారు. జిల్లాలో అత్యధిక సంఖ్యలో వున్న నువ్వులు పండించే రైతులకు యీ ప్లాంటు ఏర్పాటు ద్వారా ఎంతో ప్రయోజనం కలుగుతుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి చెప్పారు.

నెల్లిమర్లలోని ఏపిఐఐసి పారిశ్రామిక పార్కులో క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద రూ.6.46 కోట్లతో చేపట్టనున్న మౌలిక వసతులు, సుందరీకరణ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. పారిశ్రామిక పార్కులో ఇప్పటికే వున్న పరిశ్రమలకు అవసరమైన వసతులు కల్పించడం, కాలువలు, అంతర్గత రోడ్లు, గార్డెనింగ్ తదితర పనులను చేపట్టనున్నట్టు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

జిల్లాలో పరిశ్రమల సమస్యల పరిష్కారానికి నిరంతరం చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి వెల్లడించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఆయా పరిశ్రమల ఏర్పాటు కోసం ఉద్దేశించిన శిలాఫలకాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశ్రామిక ప్రోత్సాహక మండలి సమావేశాలను ప్రతి నెలా నిర్వహిస్తూ పరిశ్రమలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంతోపాటు వారికి రావల్సిన ప్రోత్సహకాలను కూడా వెనువెంటనే మంజూరు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ఎలాంటి సమస్య వున్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు సిద్ధంగా వున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో పరిశ్రమల జిల్లా అధికారి పాపారావు, బ్లూఫిన్ పరిశ్రమ ప్రతినిధి ఆర్.గణపతిరావు, ఉద్యానశాఖ అధికారులు పాల్గొన్నారు. జైకిసాన్ పరిశ్రమ ప్రతినిధి సరస్వతి సి.ఎం. క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కార్మిక వర్గ పోరాటాలను ఉధృతం చేయడమే నండూరికి అర్పించే నివాళులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వరంగ పరిశ్రమలను, కార్మిక హక్కులను రక్షించుకోవడం కోసం ఉధృతమైన కార్మిక పోరాటాలను నిర్వహించడమే నండూరి ప్రసాదరావు గార్కి అర్పించే ఘనమైన నివాళులని సిఐటియు జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి అజశర్మ పేర్కొన్నారు. కా. నండూరి ప్రసాదరావు గారి 22వ వర్ధంతి సభను జగదాంబ వద్ద గల ఎన్‌పిఆర్ భవనం (సిఐటియు ఆఫీస్)లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పూర్వ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కా.వి.ఎస్.పద్మనాభరాజుగారు, ఎ.అజశర్మ నండూరి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ అధ్యక్షతన సభ జరిగింది.

ఈ సభలో కా. అజశర్మ, కా. పద్మనాభ రాజులు మాట్లాడుతూ నండూరి ప్రసాదరావు సిఐటియు ఆంధ్రరాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా పనిచేసారన్నారు. విశాఖ కార్మిక వర్గ ఉద్యమంతో ఆ జీవితం పెనవేసుకుందన్నారు. ఆంధ్రయూనివర్శిటీ, హిందూస్థాన్ షిప్‌యార్డ్‌లో యూనియన్ ఏర్పాటు, అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర వహించారన్నారు. స్టీల్‌ప్లాంట్ నిర్మాణంలోనూ, విశాఖజిల్లాలో బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించడంలోనూ ఏనలేని కృషి చేసారన్నారు. ఆయన రాజ్యసభ సభ్యునిగా, శాసనమండలి సభ్యునిగా పనిచేసారన్నారు. తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారన్నారు. కార్మిక సంఘం కంటే ముందుగా అఖిల కిసాన్ సభలో పనిచేస్తూ రైతు రక్షణ పేరుతో మందస (శ్రీకాకుళం) నుండి మద్రాసు వరకు జరిగిన పాదయాత్రలో పాల్గొన్నారన్నారు. విశాఖ జిల్లాలో జగదాంబ వద్ద నున్న సిఐటియు ఆఫీస్ ఆయనే కొనుగోలు చేసారన్నారు. అందుకనే జగదాంబ వద్ద సిఐటియు ఆఫీస్‌కు ఆయన పేరునే పెట్టమన్నారు.

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి. కుమార్ మాట్లాడుతూ కా. నండూరి ప్రసాదరావు గారి వర్ధంతి సందర్భంగా డిసెంబరు 30వ తేది నాడు ప్రపంచీకరణ, ఉపాధి అంశాలపై జాతీయ సెమినార్ నిర్వహిస్తున్నమన్నారు. ఈ సెమినార్‌కు ముఖ్య అతిధిగా ప్రముఖ ఆర్థిక వేత్త ప్రభాత్‌పట్నాయక్ హాజరు అవుతున్నారని తెలిపారు. కా. నండూరి ప్రసాదరావు గారి స్ఫూర్తితో నేడు బిజెపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉధృతమైన పోరాటాలు నిర్వహించడానికి కార్మిక వర్గం సిద్ధం కావాలని కోరారు. ఈ సభలో సిఐటియు సీనియర్ నాయకులు ఎస్.జ్యోతీశ్వరరావు, వై.రాజు, ఎం.సుబ్బారావు, జి.అప్పలరాజు, జి.పోలీశ్వరరావు, జగదాంబ, మద్దిలపాలెం జోన్ కార్యదర్శులు కె.వి.చంద్రమౌళి, పి.వెంకటరావు, ఎం.సూరీడు, కె.నరసింగరావు, పీతాల అప్పారావు, శివ, కుమారి, భారతిలు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు సభ్యత్వం కార్డులు అందజేసిన డిప్యూటీ సీఎం

## 40 మందికి ఒకేసారి సభ్యత్వ కార్డులు



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):** కె.కోటపాడు మండలం ఏ.కోడూరు కల్లు గీత కార్మికుల సొసైటీలో అపరిష్కృతంగా ఉన్న సభ్యత్వ నమోదుకు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చొరవ చూపారు. దీంతో 40 మంది కార్మికులకు ఒకేసారి సభ్యత్వ కార్డులను మంజూరు కావడంతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. కొత్తగా సభ్యత్వ కార్డులు పొందిన శెట్టి శ్రీనివాసరావు, రాజు తదితరులకు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చేతుల మీదుగా తారువలోని ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎట్టకేలకు తమకు ఈ కార్డులు జారీ చేయించి ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు పొందడానికి వీలు కల్పించిన ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కి కార్మికులంతా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటపాడు ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, జడ్పిటిసి కర్రి సత్యం, ఎక్సైజ్ సిఐ శ్రీనివాసరావు, గ్రామ వైసిపి అధ్యక్షులు బి.ప్రకాశమ్మ, ఎంపీటీసీ గౌతమి శంకరరావు పాల్గొన్నారు.

# విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్నతభారత-అభియాన్'' అవగాహన సదస్సు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పెందుర్తి నియోజకవర్గం.నరవ స్థానిక విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ''ఉన్నత భారత అభి మాన్ ''అవగావన సదస్సు ఉన్నత భారత్ అభియాన్ నోడల్ అధికారి జి. నాగరాజు పర్యవేక్షణలో ప్రారంబించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉన్నత భారత అభియాన్ రీజనల్ కోఆర్డినేటర్ భొశెట్టి పావని పాల్గొని విదార్థిని, విదార్థు లకు యూబీఏ గురించి పూర్తి అవగాహన కల్పించి, అదేవిదంగా సోషల్ రెస్పాన్సిబిలిటు పెంపొందించు కొని, సమాజం అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని సూచించారు. అదేవిధంగా జీవితంలో ఉన్నత శిఖరాలను అదిరోహంచాలని విద్యార్థులనుద్దేశించి పలు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా రూరల్ డెవలప్మెంట్ మీద వర్క్ షాప్ నిర్వహించబడింది.ఈ వర్కషాప్క మరో ముఖ్యఅతిథిగా ఏవిఎన్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ పి. కృష్ణకుమారి పాల్గొని విద్యార్థిని విద్యార్థు లకు రూరల్ డెవలప్మెంట్ మీద క్షుణ్ణంగా వివరించి. గ్రామాలలో ఉన్న ప్రజలు ఏవిదంగా సమస్యలకు గురువుతున్నారో.ఆ

సమస్యలకు పరిష్కార మార్గాలను తెలియజేసి, ప్రతిఒక్కరు గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.. వి.శ్రీదర పట్నాయక్, ఈసీఈ విభాగ అధిపతి బి. జీవన్ రావు కళాశాల యూబిఏ కోఆర్డినేటర్ చిటిమిరెడ్డి వీరునాయుడు,ఉమెన్స్ గ్రీవెన్స్ సెల్ కోఆర్డినేటర్ డా.. కే ఉయానా, వివిద విభాగాల అధిపతులు, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తరితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఆడారి ఆనంద్ కుమార్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బుధవారం ఉదయం 10 గంటలకు 52వ వార్డు మర్రిపాలెం ఉడా లేఅవుట్ లో మర్రి పాలెం ఉడా లేఅవుట్ రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ శివాలయం, అమ్మవారి ఆలయం, శ్రీ వల్లి దేవసేన సహిత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయాలకు వైయస్సార్సీపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు హెూ మాలు చేసి డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, అసోసియేషన్ సభ్యులతో కలిసి ఈ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అధ్యాత్మిక భావనను అలవర్చు కోవాలని అన్నారు. మర్రిపాలెం ఉడా లేఔట్ ప్రాంతం అధ్యాత్మికతకు... ప్రశాంతతకు నిలయంగా మారిందన్నారు.

మర్రిపాలెం ఉడా లేఔట్ ను ఎన్ఏడి కొత్త రోడ్డు పరిసర ప్రాంతాల్లో ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దడంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ కృషి ఉందని ఆయన కొనియాడారు.

ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని అసోసియేషన్ సభ్యులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి సురేష్, క్యాషియర్ కనకారావు, బాలాజీ పాఠశాల డైరెక్టర్ ఎం. రవికుమార్, వినాయక గుడి చైర్మన్ మురళి పట్నాయక్, కార్యదర్శి సూర్యనారాయణ గారు , జాయింట్ కార్యదర్శి శంకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆల్ఫా కృష్ణ, 90 వ వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సంపూర్ణ కార్తీక మహాపురాణం

## (నిత్య పారాయణం)

**పదునెమిదవ రోజు పారాయణము**

**పంచమాధ్యాయము**

నారదుడు చెప్పినదంతా విన్న పృథువు 'ఓ దేవర్షీ! కార్తీక మాసపు గొప్పదనమును వివరించి, నన్ను ధన్యుని చేశావు. అదే విధంగా స్నానాదివిధుల్ని, ఉద్యాపన విధినీ కూడా యథావిధిగా తెలియజేయవలసిన'దని కోరగా, నలువ చూలి ఇలా చెప్పసాగాడు.

**కార్తీకవ్రత విధి విధానములు**

శౌచం

**శ్లో॥ అశ్వీన్యస్యతు మాసస్య యా శుద్ధైకాదశీ భవేత్ కార్తీకస్య వ్రతారంభం తస్యాం కుర్యా దతంద్రితః ॥**

మహారాజా! ఈ కార్తీక వ్రతాన్ని అశ్వీయుజ శుద్ధ ఏకాదశినాడే ప్రారంభించాలి. ముఖమార్జనం చేయని వాళ్లకు మంత్రాలు పట్టివ్వవు. కాబట్టి ముఖమునూ, జిహ్వనూ ఎప్పుడూ శుభ్రంగా వుంచుకోవాలి.

మంత్రం: **ఆయుర్బలం యశోవర్చః ప్రజాః పశు వసూనిచ బ్రహ్మప్రజ్ఞాం చ మేథాం చ త్వన్నో దేహవనస్పతే ॥**

అనే మంత్రం పఠిస్తూ దంతధావనం చేసుకోవాలి. క్షయతిథులలోనూ, ఉపవాస దినాలలోనూ, పాడ్యమి అమావాస్య నవమి పక్ష సప్తమి సూర్యచంద్ర గ్రహణాలూ - ఈ వేళల్లో దంతధావనం చేయకూడదు. ముళ్ల చెట్లు, ప్రత్తి, వావి, మోదుగ, మర్రి, ఆముదం ఈ చెట్ల యొక్క పుల్లలతో దంతధావనం చేసుకోకూడదు.

దంతధావనం తరువాత భక్తి- నిర్మలబుద్ధి కలవాడై గంధ పుష్ప తాంబూలాలను గ్రహించి శివాలయానికి గాని, విష్ణ్వాలయానికి గాని వెళ్లి అక్కడి దైవతాలకు అర్ఘ్యపాద్యాది ఉపచారాలను ఆచరించి, స్తోత్ర నమస్కారాల్ని సమర్పించి, నృత్యగీత వాద్యాది సేవలను చేయాలి. దేవాలయాలలోని గాయకులు, వర్తకులు, తాళమృదంగాది వాద్య విశేష విద్వాంసులు, వీళ్లందర్నీ విష్ణు స్వరూపులుగా భావించి పుష్పతాంబూలాదులతో అర్చించాలి. కృతయుగం లో యజ్ఞం, ద్వాపరంలో దానం భగవత్ప్రీతికరాలు కాగా, ఈ కలియుగంలో భక్తియుతమైన సంకీర్తన మొక్కటే ఆ భగవంతునికి సంతసాన్ని కలిగిస్తుంది.

హరిహర దుర్గా గణేశ సూర్యారాధనలకు ఉపయోగించకూడని పూవులు ఓ రాజా! దిరిశెన, ఉమ్మెత్త, గిరిమల్లి, మల్లి, బూరుగ, జిల్లేడు, కొండగోగు - వీటి పుష్పాలుగాని, తెల్లటి అక్షతలుగాని విష్ణువును పూజించుటకు పనికిరావు. అదే విధంగా జపాకుసుమాలు, మొల్ల పుష్పాలు, దిరిశెన పూవులు, బండి గురువింద, మాలతి పుష్పాలు - ఇవి ఈశ్వరుడిని పూజించేందుకు తగవు, ఎవరైతే సిరిసంపదలు కావాలని కోరుకుంటున్నారో అటువంటివాళ్ల



తులసీదళాలతో వినాయకుడినీ గరికతో దుర్గాదేవినీ - అవిసెపువ్వులతో సూర్యునీ పూజించకూడదు. ఏ ఏ దేవలలకు ఏఏ పూవులు శ్రేష్టమైనవఓ వాటితోనే పూజించాలి. అలా పూజించినప్పటికీ కూడా -

**శ్లో॥ మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం సురేశ్వర యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే ॥**

'ఓ దేవా! మంత్ర క్రియాదిక లోపభూయిష్టమైనప్పటికినీ, నాచే చేయబడిన పూజ నీకు పరిపూర్ణమైనదగును గాక' అని క్షమాపణ కోరుకోవాలి. ఆ పిదప దైవానికి ప్రదక్షిణ నమస్కారాదులను ఆచరించి, పునః క్షమాపణలు చెప్పుకుని, నృత్యగానాది ఉపచారాలతో పూజను సమాప్తి చేయాలి. ఎవరైతే కార్తీక మాసంలో ప్రతిదినం రాత్రి శివపూజను గాని, విష్ణుపూజను గాని ఆచరిస్తారో వాళ్ల సమస్త పాపాల నుండి విడివడిన వాళ్లయి - వైకుంఠాన్ని పొంది తీరుతారు.

పంచమోధ్యాయస్సమాప్తః (ఐదవ అధ్యాయము సమాప్తము)

**షష్ఠాధ్యాయము**

**నారదుడు చెబుతున్నాడు:** రాజా! మరింత వివరంగా చెబుతాను విను. వ్రతస్థుడు మరో రెండు ఘడియలలో తెల్లవారుతుందనగా నిద్ర లేచి, శుచియై నువ్వులూ, దర్భలూ, అక్షతలు, పువ్వులు, గంధమూ తీసుకుని నది వద్దకు వెళ్లాలి. చెరువులలోగాని దైవనిర్మిత జలాశయాలలో గాని, నదులలోగాని, సాగరసంగమాల లో గాని స్నానం చేస్తే - ఒకదాని కంటే ఒకటి పది రెట్ల పుణ్యానిస్తుంది. ఏ పుణ్యతీర్థంలో స్నానం చేసినా - అంతకు పది రెట్లు ఫలం కలుగుతుంది. ముందుగా విష్ణువుని స్మరించి, స్నాన సంకల్పం చేసి, దేవతలకు అర్ఘ్యాలనీయాలి.

**అర్ఘ్యమంత్రం**

**శ్లో॥ నమః కమలనాభాయ నమస్తే జలశాయినే నమస్తేస్తు హృషీకేశ గృహాణార్ఘ్యం నమోస్తుతే ॥**

ఉపరివిధంగా అర్ఘ్యాదులనిచ్చి, దైవధ్యాన నమస్కారాదులను చేసి 'ఓ దామోదరా! ఈ జలముందు స్నానము చేయుటకు ప్రయత్నించుచున్నాను. నీ అనుగ్రహం వలన నా పాపములన్నీ నశించిపోవును గాక! హే రాధారమణా! విష్ణూ! కార్తీక వ్రతస్నాతునడగు చున్న నా అర్ఘ్యాన్ని స్వీకరించుదువు గాక!

**స్నానవిధి**

ఇలా వ్రతస్థుడు గంగ, విష్ణు, శివ, సూర్యుల్ని స్మరించి బొడ్డులోతు వరకు నీటిలో దిగి, యధావిధిగా స్నానం చేయాలి. గృహస్థులు ఉసిరిక పప్పు, నువ్వుల చూర్ణంతోనూ - యతులు, తులసి యొక్క మొదలి మన్నుతోనూ స్నానం చేయాలి. విదియ, సప్తమి, దశమి, త్రయోదశి, అమావాస్య ఈ ఆరు తిథులలోనూ నువ్వులతోనూ, ఉసిరిపండ్లతోనూ స్నానం చేయకూడదు. ముందుగా శరీరశుద్ధికి స్నానం చేసి, ఆ తరువాతనే మంత్ర స్నానం చేయాలి. స్త్రీలు, శూద్రులు పురాణోక్త మంత్రాలతోనే స్నానం చేయాలి.

'భక్తిగమ్యుడై ఎవడు దేవకార్యార్థం త్రిమూర్త్యాత్మకుడయ్యాడో సర్వపాపహరుడైన ఆ విష్ణువు నన్నీ స్నానముచే పవిత్రుని చేయుగాక! విష్ణ్వాజ్ఞాపరులైన ఇంద్రాది సమస్త దేవతలును నన్ను పవిత్రుని చేయుదురు గాక! రోహా యజ్ఞ మంత్రబీజ సంయుతాలైన వేదాలు, వశిష్ఠ కశ్యపాది మునివరిష్ఠుల నన్ను పవిత్రునిగా చేయుదురుగాక, గంగాది సర్వనదులు, తీర్థాలు, జలధారలు, నదాలు, సప్త సాగరాలు, హ్రదాలు నన్ను పవిత్రుని చేయుగాక, ముల్లోకాలలోనూ గల అరుంధత్యాది పతివ్రతామ తల్లులు, యక్ష, సిద్ధ, గరుడాదులు - ఓషధులు, పర్వతాలు నన్ను పవిత్రు చేయుగాక!''

ఉపరి మంత్రయుక్తంగా స్నానం చేసి చేతియందు పవిత్రాన్ని ధరించి దేవ ఋషి - పితృ తర్పణాలను విధిగా చేయాలి. కార్తీకమాసంలో పితృతర్పణ పూర్వకంగా ఎన్ని నువ్వులయితే విడువబడుతున్నాయో అన్ని సంవత్సరముల పాటు పితృదేవతలు స్వర్గంలో నివసిస్తారు. ఆ తర్పణానంతరం నీటి నుండి తీరానికి చేరి, ప్రాతఃకాలానుష్ఠానం (సంధ్యావందనాది) నెరవేర్చుకొని- విష్ణు పూజను చేయాలి. పిదప అర్ఘ్యమంత్రం-

**శ్లో॥ ప్రతిపత్ కార్తీకమాసే స్నాతస్య విధినామమ గృహాణార్ఘ్యం మయాదత్తంరాధయా సహితోహరే ॥**

అనే మంత్రంతో గంధ పుష్పఫలాలతో కూడిన అర్ఘ్యాన్ని, క్షేత్ర తీర్థ దైవతాలను స్మరించి సమర్పించాలి. అనంతరం వేదపారీణులైన బ్రాహ్మణులకు భక్తిపూర్వకంగా గంధ తాంబూలాదులిచ్చి పూజించి నమస్కరించాలి. అలా పూజించేటప్పుడు -

**శ్లో॥ తీర్థాని దక్షిణే పాదే వేదాస్త న్ముఖమాశ్రితాః సర్వాంగేష్వాశ్రితాః దేవాః పూజితోసిమదర్పయా ॥**

'కుడి పాదమందు సర్వతీర్థములు, ముఖమందు చతుర్వేదములు, అవయవము లందు సర్వదేవతలతో అలరారే ఈ బ్రాహ్మణ పూజ వలన పవిత్రుడనవుతున్నాను' అని అనుకోవాలి. అటు మీదట వ్రతస్థుడు హరి ప్రియమైన తులసికి ప్రదక్షిణ మాచరించి - ''దేవతలచే నిర్మించబడి, మునులచే పూజింపబడిన విష్ణు ప్రేయసివగు ఓ తులసీ! నీకు చేస్తున్న నమస్కారము నా పాపాలను నాశనము చేయుగాక' అనుకొని- నమస్కరించుకోవాలి. తదుపరి స్థిరబుద్ధి కలవాడై హరికథ, పురాణ శ్రవణాదులలో పాల్గొనాలి. ఇప్పుడు నేను చెప్పినది చెప్పినట్లుగా ఏ భక్తులైతే ఆచరిస్తారో వాళ్ల తప్పనిసరిగా దైవసాలోక్యాన్ని పొందుతారు. సమస్త రోగహారకము, పాపమారకము, సద్బుద్ధిదాయకమూ, పుత్రపౌత్ర ధనప్రదమూ, ముక్తికారకమూ, విష్ణుప్రీతికరమూ అయిన కార్తీక వ్రతాన్ని మించింది, కలియుగంలో మరొకటి లేదు.

**అయిదూ, ఆరు అధ్యాయములు**

**పదునెనిమిదవ (బహుళ తదియ) నాటి పారాయణము సమాప్తము**

# చిరు ధాన్యాలతో చేసిన బ్రేక్‌ఫాస్ట్ తింటే.. త్వరగా బరువు తగ్గుతారు..!



కరోనా పుణ్యామా అంటూ.. చాలా మందికి ఆరోగ్యంపై శ్రద్ధపెరిగింది. వారి డైట్‌లో అన్‌హెల్తీ ఆహారాన్ని తీసేసి.. ఆరోగ్యకరమైన, పోషకవిలువలున్న ఆహారానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ మధ్యకాలంలో చిరుధాన్యాలు తమ ఆహారంలో చేర్చుకోవడానికి ఎక్కువమంది ఆసక్తి చూపుతున్నారు. ఆరోగ్యమే మహా భాగ్యమంటూ చిరుధాన్యాలను తమ ఆహార మెనూలో చేర్చుకోవడానికి ఇష్టపడుతున్నారు. అరికల పొంగలి, కొర్రల ఇడ్లీ, సజ్జల దోశలు, జొన్న రొట్టెలు.. ఇలా చిరుధాన్యాలతో ఎన్నో రకాల డిషెస్ చేసుకుని ఎంజాయ్ చేస్తున్నారు. చిరుధాన్యాలు తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది, ఎన్నో అనారోగ్యాలు దూరమవుతాయని చాలా మందికి తెలుసు. ఇవి మనం ఫిట్‌గా ఉండటానికి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. శరీర బరువుని కంట్రోల్‌లో ఉంచుకోవడానికి, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతోపాటు, మీ డైట్‌లో చిరుధాన్యాలు చేర్చుకుంటే మంచి రిజల్ట్స్ ఉంటాయని చెబుతున్నారు.

చిరుధాన్యాలలో మన శరీరానికి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్, ఫైబర్, సాల్ట్స్, మినరల్స్, విటమిన్ B12, B6 వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. . మాంసాహారంతో పోలిస్తే చిరుధాన్యాల్లో ప్రొటీన్ ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీనిలో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. మహిళలు చిరుధాన్యాలను వారి డైట్‌లో చేర్చుకుంటే.. రక్తహీనత సమస్య పరిష్కారం అవుతుంది. దీనిలో పుష్కలంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియ సమస్యలను దూరం చేస్తుంది. బౌల్ మూవ్‌మెంట్ సాఫీగా ఉండేలా చూసుకుంటుంది.

**కొలెస్ట్రాల్ కరుగుతుంది..** చిరుధాన్యాలు బరువు తగ్గేందుకు సహాయపడతాయని ఇక్రిశాట్ వెల్లడించింది. . చిరుధాన్యాలను తరచూ తినడం వల్ల శరీరంలోని మొత్తం కొలెస్ట్రాల్‌తో పాటు, హానికారక ట్రైగ్లిజరైడ్స్ మోతాదునూ తగ్గిస్తాయని స్పష్టం చేసింది. వివిధ దేశాలకు చెందిన ఐదు సంస్థలు ఇక్రిశాట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అధ్యయనంలో ఇప్పటికే జరిగిన 19 పరిశోధనల ఫలితాలను విశ్లేషించారు. చిరుధాన్యాలను తరచూ తిన్నవారిలో మొత్తం కొలెస్ట్రాల్ మోతాదు 8% వరకు తగ్గిందని, అదే సమయంలో హానికారక లోడెన్సిటీ లిపోప్రొటీన్ కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్), ట్రైగ్లిజరాల్ కూడా 10% వరకు తగ్గినట్లు ఈ అధ్యయనం స్పష్టం చేసింది.

**క్యాలరీలు త్వరగా కరుగుతాయి..** చిరుధాన్యాలలో ఉండే ఫైబర్ ఆహారం ద్వారా శరీరం పొందిన అధిక క్యాలరీలను ఖర్చయ్యేలా చేస్తుంది. దీనివల్ల అధిక బరువు సమస్య దరిచేరదు. చిరుధాన్యాలలో ఉండే.. విటమిన్ B కార్బొహైడ్రేట్లు, ఫ్యాట్స్‌ను విచ్ఛిన్నం చేసి.. రక్తంలోని హెూమోసిస్టీన్ స్థాయుల్ని అదుపులోకి తెస్తుంది. దీని కారణంగా రక్తనాళాల్లో ఎక్కువ కొవ్వులు చేరవు. చిరుధాన్యాలు రోజూ ఆహారంలో చేర్చుకుంటే గుండె సమస్యలు రావని నిపుణులు చెబుతున్నారు.

**బరువు తగ్గుతారు..** బరువు తగ్గాలనుకునే వారికి చిరుధాన్యాలు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. పప్పు ధాన్యాలతో పోలిస్తే చిరుధాన్యాల్లో ఫైబర్, విటమిన్లు, ఫ్యాటీ యాసిడ్స్, అమైనో యాసిడ్స్.. వంటివన్నీ అధికంగా లభిస్తాయి. దీనిలో మాంగనీస్, ఫాస్ఫరస్, మెగ్నీషియం, కాపర్.. వంటి శరీరానికి అవసరమైన మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. శరీరానికి అవసరమైన పోషకాలన్నీ లభించడం వల్ల ఎక్కువ సమయం ఆకలి వేయకుండా ఉంటుంది. చిరుధాన్యాలు జీవక్రియల పనితీరును కూడా మెరుగుపరుస్తాయి. దీంతో శరీరంలో పేరుకున్న కొవ్వు నిల్వలు సులభంగా కరిగిపోతాయి. దీనివల్ల, శరీర బరువు కంట్రోల్‌లోనిక వస్తుంది.

**ఎముకలు స్ట్రాంగ్ అవుతాయ్..** ఈ రోజుల్లో చాలా మంది మహిళలు కాల్షియం లోపంతో బాధపడుతున్నారు. దీనికారణంగా ఎముకల సమస్యలు అధికమవుతున్నాయి. రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలు తీసుకుంటే.. కాల్షియం లోపాన్ని భర్తీ చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు. రాగుల్లో లభించే క్యాల్షియం, విటమిన్ 'డి'.. ఎముకలు బలంగా తయారయ్యేందుకు దోహదపడతాయి. కాబట్టి రోజూ చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే ఎముకలు దృఢంగా తయారవుతాయి.

# కాళ్ల వాపు కిడ్నీ జబ్బుకు సంకేతమా?



నడుము నొప్పి వస్తే చాలు కిడ్నీ జబ్బు ఉందని, కిడ్నీల్లో రాళ్లు ఉన్నాయని అందుకే నడుము నొప్పి వస్తుందని అంటారు. అలాగే మూత్రం రంగు మారితే, కాళ్ల వాపు వస్తే కిడ్నీలు పాడై పోయాయని భయపడతారు. అయితే ఇందులో కొంత నిజం ఉన్న మాట వాస్తవమే అయినా.. ప్రతి చిన్న విషయానికి మథన పడిపోవాల్సిన అవసరం లేదని అంటున్నారు వైద్యులు. అలాగే శరీరంలో వచ్చే చిన్న చిన్న మార్పులను కూడా క్షుణ్ణంగా గమనించాలని సూచిస్తున్నారు.

దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి అనేది గుర్తించబడని ప్రజారోగ్య సంక్షోభం. దీని వల్ల చనిపోతున్న వారి సంఖ్య.. రొమ్ము క్యాన్సర్ లేదా ప్రోస్టేట్ క్యాన్సర్ కంటే ఎక్కువగా ఉంది. కిడ్నీ జబ్బు, మధుమేహం, అధిక రక్తపోటు ఈ మూడూ ఉన్న వారి కాళ్లలో ఎడెమా(వాపు) రావొచ్చు.

**కాళ్ళ వాపుకు కారణాలేంటి?** కాళ్లలో వాపు అనేక కారణాల వస్తుంది. ఈ కారణాలు సాధారణం నుండి తీవ్రమైనని వరకు ఉంటాయి. ఎక్కువ సేపు కూర్చున్నా లేదా నిలబడినా - లేదా మీరు చాలా బిగుతుగా ఉండే ప్యాంటు ధరించినా.. మీ కాళ్ళలో ద్రవం పేరుకుపోతుంది దీని వల్ల కాళ్లు ఉబ్బుతాయి. ఇవి సులభంగా పరిష్కరించబడే పరిస్థితులు. మీరు అధిక బరువు, ఊబకాయం లేదా గర్భవతి అయినట్లయితే, మీరు తరచుగా కాళ్ళ వాపును కూడా గమనిస్తారు. ఎందుకంటే పై నుండి వచ్చే ఒత్తిడి మీ కాళ్ళలోకి ద్రవాన్ని క్రిందికి నెట్టివేస్తుంది.


**నిరంతర కాలు వాపు, అయితే, అంతర్లీన వైద్య పరిస్థితికి హెచ్చరిక సంకేతం కావచ్చు:** గుండె వ్యాధి దీర్ఘకాలిక సిరల లోపం, డీప్ వెయిన్ థ్రాంబోసిస్, గుండె వాపు (పెరికార్డిటిస్), మధుమేహం, కిడ్నీ వ్యాధి లేదా మూత్రపిండ వైఫల్యం, ఊపిరితిత్తుల రక్తపోటు మూత్రపిండాల పాత్ర రెండు మూత్రపిండాలు రక్తం నుండి అదనపు నీరు మరియు వ్యర్థ ఉత్పత్తులను ఫిల్టర్ చేయడానికి "నెఫ్రాన్స్" అని పిలువబడే నిర్మాణాలను ఉపయోగిస్తాయి. అవి మూత్రాన్ని ఏర్పరుస్తాయి. ద్రవ సమతుల్యతను నియంత్రించడం ద్వారా, కిడ్నీలు మొత్తం శరీరంలో సోడియం, పొటాషియం, భాస్వరం మరియు కాల్షియం స్థాయిలను కూడా నియంత్రిస్తాయి. ప్రక్రియ సమర్థవంతంగా పనిచేయడానికి, మూత్ర పిండాలు సరైన ఒత్తిడిలో తగినంత రక్త ప్రవాహాన్ని పొందాలి. కిడ్నీకి దారి తీసే ధమనులు పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్‌తో బాధపడుతున్నట్లయితే లేదా దీర్ఘకాలిక సిరల లోపం వంటి రక్త ప్రవాహం మందగించినట్లయితే, మూత్రపిండాలు సరిగ్గా పనిచేయలేవు.

**కిడ్నీ వ్యాధికి కారణమేమిటి, సమస్యలు ఏమిటి?** 2015-2017 నుండి 76% కిడ్నీ ఫెయిల్యూర్ కేసులలో ప్రాథమిక రోగ నిర్ధారణ మధుమేహం లేదా అధిక రక్తపోటు, పరిస్థితులు అనుసంధానించబడి ఉన్నాయని సూచిస్తున్నాయి. మీకు మూత్రపిండ వ్యాధి ఉన్నట్లయితే, లక్షణాలు ఉన్నా లేదా లేకపోయినా, మీకు హృదయ సంబంధ వ్యాధులు మరియు మరణాల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అదనంగా, రక్తపోటు చాలా ఎక్కువగా పెరిగితే హృదయ సంబంధ వ్యాధులు మూత్రపిండాల వ్యాధికి కారణమవుతాయి. వ్యాధి ముదిరే వరకు చాలా మందికి లక్షణాలు ఉండవు. కానీ అవి సంభవించినప్పుడు, అవి తరచుగా రక్తంలో వ్యర్థ పదార్థాల పేరుకుపోవడం వల్ల ఉంటాయి. మీరు రక్తపోటుతో పాటు రక్తహీనత, బలహీనమైన ఎముకలు, పోషకాహార లోపం మరియు నరాల మరియు రక్తనాళాలకు నష్టం కలిగించే అవకాశం ఉంది. సమస్యలు నెమ్మదిగా అభివృద్ధి చెందుతాయి. కానీ అవి చివరికి మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తాయి. కిడ్నీలు విఫలమైన తర్వాత, మీరు సజీవంగా ఉండటానికి డయాలసిస్ లేదా కిడ్నీ మార్పిడి చేయాలి.

**కిడ్నీ- కాళ్ల వాపు మధ్య సంబంధం ఏంటి?** మూత్రాన్ని వడపోసే నెఫ్రాన్‌లకు నష్టం జరగడం వల్ల నెఫ్రోటిక్ సిండ్రోమ్ అని పిలిచే వ్యాధి బారిన పడతారు. మీ రక్తంలో ప్రోటీన్ అల్బుమిన్ స్థాయిలు తగ్గడం మరియు మూత్రంలో స్థాయిలు పెరగడం వలన ద్రవం పేరుకుపోతుంది. సాధారణంగా చీలమండలు మరియు పాదాల చుట్టూ ఎడెమా ఏర్పడుతుంది. ఆరోగ్యకరమైన మూత్రపిండం అల్బుమిన్ మూత్రంలోకి ప్రవేశించనివ్వదు.

**రెండు పరీక్షలతో కిడ్నీ వ్యాధిని గుర్తించవచ్చు: 1. రక్త పరీక్ష:** రక్త పరీక్ష ద్వారా క్రియేటినిన్ కాన్సన్ ట్రేషన్ ను గుర్తించవచ్చు. మూత్రపిండాల పనితీరు తగ్గితే, క్రియేటినిన్ పెరుగుతుంది. **2. మూత్ర పరీక్ష:** మూత్రంలో అల్బుమిన్ ఎంత ఉందో గుర్తించవచ్చు. దీని వల్ల మూత్రపిండాలు మూత్రాన్ని సక్రమంగా వడపోస్తున్నాయో లేదో తెలుసుకోవచ్చు. మీరు కాళ్ల వాపును గమనించినట్లయితే కారణాన్ని గుర్తించడానికి పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. సమగ్ర వాస్కులర్ కేర్ అనేది మీ రక్త ప్రసరణ వ్యవస్థలోని ఏ భాగాలను ప్రభావితం చేస్తుందో నిర్ధారించడానికి సమగ్ర వాస్కులర్ పరీక్షను అందిస్తుంది. మూత్రపిండ వ్యాధి పాక్షికంగా కారణమో లేదో తెలుసుకోవడానికి రక్త పరీక్షలు అవసరం అవుతాయి.

# కనుబొమ్మలు మరింత ఆకర్షణీయంగా కనిపించడం ఎలా?



ముఖ సౌందర్యాన్ని పెంచడంలో కనుబొమ్మల పాత్ర ముఖ్యమైనది. కనుబొమ్మలు లేని ముఖాన్ని ఊహించుకోవడానికి కూడా ఇష్టపడను. చిన్న వెంట్రుకలు ఉన్నా, ఒత్తుగా కనుబొమ్మలు ఉన్నాయనేది అందరి కోరిక. ముఖం యొక్క మొత్తం అందాన్ని సులభంగా మార్చగల భాగం కనుబొమ్మ!

మీరు మేకప్ వేసుకునే వారైతే, మరింత మెరుగ్గా కనిపించేలా రాయవచ్చు. ప్రతి ఒక్కరికి భిన్నమైన కనుబొమ్మల డిజైన్ ఉంటుంది. కొన్ని సహజంగా ఆకర్షణీయంగా ఉంటే, చాలా మంది అందంగా కనిపించడానికి పార్లర్‌కు వెళ్లాలి.

1. **వంపు లేని కనుబొమ్మలు** వంపు లేని కనుబొమ్మల కంటే ఎక్కువ బాధించేది బహుశా ఏమీ లేదు. మీ నుదురులో వంపు లేనప్పుడు, మీ ముఖం ఎల్లప్పుడూ భావరహితంగా కనిపిస్తుంది.

**దీనికి మంచి పరిష్కారం:** కనుబొమ్మ పెన్సిల్‌ను మీ కనుపాప వెలుపలి అంచుతో సమలేఖనం చేయడం ద్వారా మీ కనుబొమ్మ యొక్క తగిన వంపును గుర్తించండి. అప్పుడు, మీరు ఈ ఆర్చ్ పాయింట్ క్రింద నుండి కనుబొమ్మను ఆకృతి చేయడం ప్రారంభించాలి. సహజంగా కనిపించేలా మీ కనుబొమ్మల ఆకారాన్ని నిర్ణయించండి. అవి కనురెప్పల నుండి దూరంగా ఉంటే, వాటి పెరుగుదల దిశలో వెంట్రు కలను విడిగా లాగండి, ఇది సహజంగా కనిపిస్తుంది. మీరు దీన్ని మొదటిసారి ప్రయత్నిస్తుంటే, కనుబొమ్మల సహజ ఆకృతిని గుర్తించ డానికి నిపుణుల సలహా పొందండి.

2. చాలా చిన్న కనుబొమ్మలు మీ కనుబొమ్మల ప్రారంభ దశల్లో బయటకు వచ్చే చిన్న వెంట్రుకలు మీకు లేకుంటే, వాటికి మేక్‌ఓవర్ ఇవ్వడానికి ఇది సమయం.

మీ ముక్కు కొన నుండి వరుసలో ఉంచడం ద్వారా మీ నుదురు కోసం సరైన ప్రారంభ బిందువును కనుగొనండి మరియు మృదువైన, చక్కటి చిట్కా నుదురు పెన్సిల్‌తో తేలికపాటి, ఈకలతో కూడిన స్ట్రోక్‌లను సృష్టించండి.

మీ కనుబొమ్మల అంచుకు కొద్దిగా ఫ్లిక్ జోడించడం మర్చిపోవద్దు. అదే రంగు యొక్క కనుబొమ్మ పొడి వాటి మధ్య అంతరాలను పూరించ డానికి మరియు మరింత సహజమైన రూపాన్ని సృష్టించడా నికి కూడా సహాయపడు తుంది. చాలా పొట్టి కనుబొమ్మల కోసం, శాశ్వత పరి ష్కారం పొందడానికి హైబ్రో పొడిగింపులను ఎంచుకోండి.

3. చిన్న/సన్నని కనుబొమ్మలు చిన్న వెంట్రుకలు, సన్నని కనుబొమ్మలు లేదా అసమాన కనుబొమ్మలు కలిగి ఉండటం ప్రతి ఒక్కరికీ చికాకు కలిగించేది. కానీ, కొన్ని సింపుల్ ట్రిక్స్‌తో మీరు ఈ సన్నని కనుబొమ్మ సమస్యను త్వరగా వదిలించుకోవచ్చు.

మీ కనుబొమ్మ జుట్టు రంగుకు సరిపోయే బ్రష్ మరియు ఐబ్రో పౌడర్ తీసుకోండి. బ్రష్ యొక్క విస్తృత ముగింపును ఉపయోగించి, కనుబొమ్మల అసమాన ప్రాంతాలను పూరించడం ప్రారంభించండి. అలాగే, బ్రష్ యొక్క కొనతో కనుబొమ్మల అంచులను అలంకరించండి.

మీరు కనుబొమ్మ పెన్సిల్‌ను ఉపయోగిస్తుంటే, సున్నితంగా మరియు సహజమైన ఆకృతి కోసం చాలా తేలికగా వర్తించండి. నేరుగా నుదురు గీతను గీయడానికి బదులుగా, మృదువైన చేతితో చిన్న గీతలను సృష్టించండి. చర్మానికి వ్యతిరేకంగా పెన్సిల్‌ను చాలా గట్టిగా నొక్కవద్దు.

4. చాలా పొడవైన కనుబొమ్మలు కనుబొమ్మలు పొడవాటి తోకలను కలిగి ఉంటే, ముఖం మొత్తం వంగిపోయి కనిపిస్తుంది. అందువల్ల, కనుబొమ్మలను సరైన రీతిలో ఆకృతి చేయడానికి సరైన నుదురు రిడ్జ్ ముఖ్యం.

పెన్సిల్‌ను నేరుగా మీ ముక్కు ముందు పట్టుకుని, వికర్ణంగా కదిలించండి. మీరు దానిని మీ కనుబొమ్మ ప్రారంభం నుండి చివరి వరకు గుర్తు పెట్టండి. అదే డిజైన్‌లో, ఐబ్రో పెన్సిల్ లేదా ఐబ్రో కలర్‌ని ఉపయోగించి కనుబొమ్మ లను నేచురల్ లుక్ కోసం గీయండి.

# పాలిసిస్టిక్ కిడ్నీ వ్యాధి లక్షణాలు!

మన శరీరంలో కిడ్నీ చాలా ముఖ్యమైన అవయవం. మూత్రం రూపంలో శరీరంలో ఉండే చెడు పదార్థాలు, రసాయనాలను తొలగించడం దీని ముఖ్యమైన పని. కానీ, మూత్రపిండంలో ఏదైనా తేడాగా కనిపిస్తే.. వ్యాధుల బారిన పడేందుకు సంకేతాలుగా గుర్తించాలి. మూత్రపిండాల్లో చిన్న తిత్తులు ఏర్పడటం ప్రారంభిస్తాయి. దీన్నే పాలిసిస్టిక్ కిడ్నీ డిసీజ్ అంటారు. సకాలంలో చికిత్స చేయకపోతే, పరిస్థితి తీవ్రంగా మారడం ప్రారంభమవుతుంది. అయితే ఈ సమస్యను సకాలంలో గుర్తించడం వల్లనే నియంత్రించే అవకాశం ఉంది.

గత కొన్నేళ్లుగా పాలిసిస్టిక్ కిడ్నీ వ్యాధి కేసులు పెరుగుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఇది ఏ వయసులోనైనా జరగవచ్చు. ఈ వ్యాధిలో మూత్రపిండంలో తిత్తులు ఏర్పడటం ప్రారంభిస్తాయి. దీనిలో ద్రవం కూడా నిండి ఉంటుంది. కొన్నిసార్లు పొక్కులు కూడా రావచ్చు. ఇలా జరిగితే కిడ్నీ పని చేసే సామర్థ్యం దెబ్బతింటుంది. ఈ వ్యాధిని సకాలంలో నియంత్రించకపోతే కిడ్నీ ఫెయిల్యూర్‌కు



దారితీస్తుందని న్యూరాలజిస్ట్ డాక్టర్ హిమాన్షు శర్మ తెలిపారు. ఈ పరిస్థితిలో డయాలసిస్ లేదా మూత్రపిండ మార్పిడికి కూడా అవకాశం ఏర్పడుతుంది.

ఈ వ్యాధి రావడానికి నిర్దిష్ట కారణాలేమీ లేవని డాక్టర్ తెలిపారు. ఇది జన్యుపరమైన వ్యాధి, ఇది ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమిస్తుందని తెలిపారు. PKD సోకిన వ్యక్తులు కూడా కాలేయం, ప్యాంక్రియాస్‌తో సమస్యలను ఎదుర్కొనే ప్రమాదం ఉంది. రక్తపోటు ఉన్నవారికి పాలిసిస్టిక్ కిడ్నీ వ్యాధి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

**లక్షణాలు ఆలస్యంగా బయటపడతాయి..** ఈ వ్యాధి లక్షణాలు చాలా ఆలస్యంగా గుర్తిస్తుంటారు.

40 ఏళ్ళు దాటిన తర్వాత శరీరంలో సమస్యలు పెరుగుతాయి. ఆ సమయంలో పీకేడీ లక్షణాలు కనిపిస్తాయి.

**లక్షణాలు ఇవే..**

పొత్తికడుపు పెరగడం, మూత్రంలో రక్తం, నిరంతర వెన్నునొప్పి, తరచుగా మూత్ర విసర్జన.

**ఇలాంటి వారు ప్రమాదంలో పడ్డట్లే..**

ఒక వ్యక్తి కుటుంబంలో PKDతో బాధపడు తున్నట్లయితే, ఈ వ్యాధి ఒక తరం నుంచి మరొక తరానికి వ్యాపిస్తుంది. అటువంటి పరిస్థితిలో, కిడ్నీలో తిత్తులు ఏర్పడటంలో ఈ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం. సకాలంలో చికిత్స చేస్తే, ఈ వ్యాధిని సులభంగా నియంత్రించవచ్చు. సరైన సమయంలో చికిత్స పొందడం ద్వారా తిత్తుల సమస్య నయమవుతుంది. కానీ, రోగి దాని గురించి అజాగ్రత్తగా ఉంటే, రాబోయే కొన్నేళ్లలో కిడ్నీ కూడా పాడయ్యే అవకాశం ఉంటుంది.

# మీ డైట్‌లో ఆ పదార్థాలుంటే 60 వయస్సులో కూడా ఎముకలకు పటుత్వం



శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే ఎముకలు బలంగా ఉండటం చాలా అవసరం. సాధారణంగా వయస్సు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనమౌతుంటాయి. అయితే కొన్ని పదార్థాలు తీసుకుంటే 60లో కూడా ఎముకలు బలంగా ఉంటాయి..

మెరుగైన ఆరోగ్యం, బాడీ ఫిట్‌నెస్ చాలా అవసరం. ముఖ్యంగా ఎముకలు బలంగా ఉంటే ఆరోగ్యం ఉంటుంది. సాధారణంగా వయస్సు పెరిగేకొద్దీ శరీరంలోని ఎముకలు బలహీనమౌతుంటాయి. దీనికి కారణం కాల్షియం లోపం. అందుకే కాల్షియం తగినంతగా లభించే పదార్థాలు తరచూ తీసుకోవాలి. దీనివల్ల ఎముకలు బలంగా మారతాయి. ఎముకల పటిష్టత కోసం ఏం తినాలో చూద్దాం..

నువ్వుల్లో ఫైబర్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలకు బలాన్నిస్తాయి. రోజూ వీటిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. అంతేకాకుండా బాడీ పెయిన్స్ వంటివి దూరమౌతాయి. వీటిని ఏ రూపంలోనైనా తీసుకోవచ్చు.

నట్స్, అంజీరలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ ఉంటాయి. ఇవి ఎముకల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజువారీ డైట్‌లో వీటిని చేర్చితే మంచి ఫలితాలుంటాయి. ఆకుకూరల్లో చాలా పోషక పదార్థాలుంటాయి. వీటివల్ల ఎముకలు పటిష్టంగా మారతాయి. తోటకూర, పాలకూరతో పాటు కాలిఫ్లవర్, బ్రోకలీ కూడా ఇందుకు దోహదపడతాయి.


ఇక బీన్స్ సేవించడం ఎముకలకు పటిష్టత ఇస్తుంది. బీన్స్‌లో మెగ్నీషియం, కాల్షియం, ఫాస్పరస్ వంటి పోషక పదార్థాలు మెండుగా ఉన్నాయి. బీన్స్‌ను మీ డైట్‌లో భాగంగా చేసుకుంటే ఎముకలు దీర్ఘకాలం పాటు ఆరోగ్యంగా ఉంటాయి. మీ వయస్సు 60కు చేరినా ఎముకల్లో పటుత్వం తగ్గదు.

# ఇలాంటి గుర్తులున్న మందులు కొంటున్నారా..

చాలా మంది జలుబు, జ్వరం, నొప్పి ఉన్నప్పుడు ఏదైనా మెడికల్ స్టోర్ నుంచి మందులు తీసుకుంటుంటారు. అంటే వైద్యుల సలహా లేకుండానే మందులు వాడుతుంటారు. మనం తీసుకునే మందు గురించి ప్యాకెట్ వెనుక చాలా సమాచారం ఇందనే విషయం చాలా కొద్ది మంది మాత్రమే గమనిస్తుంటారు. మెడిసిన్ ప్యాకెట్ వెనుక భాగంలో దానిపై RX, NRX, XRX అని రాసి ఉంటుంది.

మందుల ప్యాకెట్ వెనుక RX అని ఎందుకు రాసి ఉంది?

మందుల ప్యాకెట్‌పై వివిధ రకాల గుర్తులు ఉంటాయి. ఈ గుర్తులు ఊరికే ఇవ్వలేదు. వాటి కారణంగా, ఔషధం వినియోగానికి సంబంధించిన సూచనలు కూడా ఉన్నాయి. ఇటువంటి గుర్తుల్లో Rx కూడా ఒకటి. Rx అని రాసి ఉంటే ఇటువంటి ఔషధాన్ని డాక్టర్ సలహా ప్రకారం మాత్రమే కొనుగోలు చేయాలి. అదేమిటంటే మీరు ఒక ఔషధం కొనుగోలు చేస్తున్నప్పుడు, ఔషధం ప్యాకెట్‌పై ఇలాంటి గుర్తు కనిపిస్తే, మీరు డాక్టర్ సలహా లేకుండా అలాంటి మందులను కొనుగోలు చేయకూడదని గుర్తించాలి.




NRX, XRX గుర్తులు..

మెడిసిన్ ప్యాకెట్ వెనుక ఎన్ఆర్ఎక్స్ గుర్తు రాసి ఉంటే, ఇటువంటి మందులను సూచించడానికి లైసెన్స్ ఉన్న వైద్యులు మాత్రమే ఇలాంటి మందులను సూచించగలరని అర్థం. ఇటువంటి ఔషధం ఏదైనా మెడికల్ స్టోర్ ద్వారా ఇచ్చినా, మీరు ఈ ఔషధాన్ని కొనుగోలు చేయకూడదు. అది చెడు పరిణామాలను కలిగిస్తుంది.

## ఆల్ ఇండియా అంతర్ విశ్వ విద్యాలయాల యోగా పోటీలకు అర్హత సాధించిన దైట్ విద్యార్థి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 26 , 27 తేదీలలో జరిగిన జె.యెన్.టి.యు. జి.వి అంతర కళాశాలల యోగా పోటీలలో స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ బి టెక్ మొదటి సంవత్సరము చదువుతున్న సి ఎస్ ఎమ్ విద్యార్థి ఎమ్ . శ్రీ వైష్ణవి గోల్డ్ మెడల్ సాధించి, డిసెంబర 1 నుండి 4 తేదీలలో జరగనున్న చైన్నై అన్నా యూనివర్సిటీ, లో జరుగు అంతర్ విశ్వ విద్యాలయాల యోగా పోటీలలో పాల్గొంటున్నట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి .సి హెచ్ శ్రీనివాసరావు తెలిపారు . తమ కళాశాల విద్యార్థి అంతర కళాశాలల పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి అంతర్ విశ్వ విద్యాలయాల యోగా పోటీలకు అర్హత సాదించడం పట్ల కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఆర్ . వైకుంఠరావు , డీన్ అకాడెమిక్స్ . డాక్టర్ . కే పార్వతి , డీన్ అకాడెమిక్స్ కో ఆర్డినేటర్ కృష్ణ నాగ్ మరియు కళాశాల అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది హర్షం తెలియజేసారు

## అన్నవరం సత్యదేవుని హుండీ ఆదాయం రూ.1.81 కోట్లు

**అన్నవరం, శంఖవరం:** అన్నవరం శ్రీ వీరవేంకట సత్యన్నారాయస్వామివారి హుండీ ఆదాయం 1 కోటి 81 లక్షల 26వేల 154 రూపాయలు వచ్చిందని ఈఓ రామచంద్రమోహన్ తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాకి ప్రకటన విడుదల చేశారు. స్వామివారికి భక్తులు సమర్పించిన బంగారం 42 గ్రాములు కాగా, వెండి 976 గ్రాములు వచ్చిందని పేర్కొన్నారు. ఇక యూఎస్ఏ డాలర్లు 701, సింగపూర్ డాలర్లు 56, ఇండోనేషియా సిరేబురూపాయ్ లు 1000, మరో ఏడు దేశాలకు చెందిన కరెన్సీ కూడా వచ్చిందన్నారు. వీటిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం దేవస్థానం బ్యాంకు ఖాతాలో జమచేసినట్టు తెలియజేశారు.

## డిసెంబర్ 2,3 తేదీలలో స్పెషల్ కాంపెయిన్



**విజయనగరం:** డిసెంబర్ 2,3 తేదీలలో ప్రత్యేక కాంపెయిన్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు.

బుధవారం రాజకీయ పక్షాల ప్రతినిధులతో కలెక్టర్ సమ్మరీ రివిజన్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 2,3 తేదీలలో బూత్ స్థాయి లో స్పెషల్ కాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు బి.ఎల్.ఓ లు బూత్ వద్ద ఉంటారని, బి.ఎల్.ఎ లు వెళ్లి జాబితాలను సారి చూసుకోవాలని తెలిపారు.

ఈ నెల 22 నుండి 28 వరకు వారం రోజుల్లో ఫారం 6 లు చేర్పుల కోసం 3516 , ఫారం 7 తొలగింపుల కోసం లు 3433 , ఫారం 8 లు కరెక్షన్ కోసం 3679 మొత్తం 10628 దరఖాస్తులు అందాయని తెలిపారు. 18, 19 ఏళ్ళ వయసుగల ఓటర్ల తక్కువ సంఖ్యలో ఉన్నందున 17 ఏళ్ళు నిండిన వారందరినీ ఓటర్లు గా చేర్పించేందుకు అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్ తో వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడడం జరిగిందని తెలికిపారు. వారి నుండి స్పందన బాగుందని తెలిపారు. ఓటర్ల కు 1 లక్ష 3 వేల ఎపిక్ కార్డులను జేనేరేట్ చేయడం జరిగిందని, ఇప్పటికే చాలా వరకు డిస్పాచ్ చేసామని తెలిపారు.

ఈ సమావేశం లో డి.ఆర్.ఓ అనిత, ఈ.ఆర్.ఓ లు వెంకటేశ్వర రావు, దొర, వై.సి.పి నుండి రొంగలి పోతన్న, టి.డి.పి కి చెందిన కిమిడి నాగార్జున, ఐ.వి.పి రాజు, ఆప్ పార్టీ నుండి దయానిధి, బి.ఎస్.పి నుండి సోములు , కాంగ్రెస్ నుండి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**విశాఖ సమాచారమ్**
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179

# ఓటింగ్ ను ప్రభావితం చేసే అంశాలను గుర్తించండి



**విజయనగరం:** ఓటింగ్ ప్రక్రియకు అవరోధం కలిగించే వ్యక్తులను, ప్రాంతాలను, గ్రామాలను, పోలింగ్ స్టేషన్లను , నియోజకవర్గాల వారీగా గుర్తించి మాపింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి తెలిపారు. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ఎన్నికల క్యాలెండరు ప్రకారం ఎన్నికల నోటిఫికేషనకు 6 నెలల ముందు నుండే సంసిద్ధత పై పలు శిక్షణా కార్యక్రమాలు ఉంటాయని, అందులో భాగంగానే వల్నరబిలిటి మాపింగ్ పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో వల్నరబిలిటి మాపింగ్ పై సెక్టరల్ అధికారులకు, సెక్టరల్ పోలీస్ అధికారులకు బుధవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాలననుసరించి స్వేచ్ఛాయుతమైన ఎన్నికల నిర్వహణ కోసం ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత ఎన్నికలకు తక్కువ సమయం ఉంటుంది కావునా ముందే ఈ సంసిద్ధతా కార్యక్రమాలు పూర్తి చేసుకోవాలని అన్నారు. వల్నరబిలిటి ని ముందుగా అర్ధం చేసుకోవాలని, పోల్ డే, ప్రీ పోల్ డే, పోస్ట్ పోల్ బాధ్యతలను పూర్తిగా తెలుసుకోవాలన్నారు. వల్నరబిలిటి లో ఓటర్లను భయ భ్రాంతులకు గురి చేసే అంశాలను, వత్తిడిని పెంచే అంశాలు, గత సంఘటనలు, రాజకీయ పక్షాల తీరు, ఓటర్ల కులం పై ప్రభావితం , బైండ్ ఓవర్ కేసులు, ఆయుధాల డిపాజిట్, మైగ్రేటేడ్ పాప్యులేషన్ , మరీ ఎక్కువ, మరీ తక్కువ శాతం ఓటింగ్ అయిన పోలింగ్ బూత్ లు వీటన్నిటి వివరాలను నిర్దేశిత ఫార్మాట్ లలో రూపొందించి పంపాలన్నారు. వీటి ఆధారంగానే ఎన్నికల సిబ్బంది, పోలీస్ డిప్లాయ్మెంట్ ఉంటుందని, ఈ వివరాలన్నీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. డిసెంబర్ 5,6 తేదీలలో అన్ని నియోజకవర్గాల్లో జాయింట్ తనిఖీ చేసి 6 వ తేదీన నివేదికలు సమర్పించాలని తెలిపారు.

గతంలో ఎన్నికల నిర్వహణ లో పాల్గొన్నప్పటికీ , ఎప్పటికప్పుడు నిబంధనలు మారుతూ ఉంటాయని, ప్రతి డాక్యుమెంట్ ను క్షుణ్ణంగా చదువుకోవాలని తెలిపరు. ఎన్నికల కమిషన్ నిబంధనలను మాత్రమే పాటించాలని, స్వంత ఆలోచనలు, తెలివి తేటలు పనికిరావని, ఉహగానాలతో నివేదికలు తయారు చేయకూడదని సూచించారు. ఈ నివేదికలు పంపేటప్పుడు పోలీస్, రెవిన్యూ, ఎన్నికల అధికారుల మధ్య సమన్వయం ఉండాలని అన్నారు. ఈ వివరాలను పొలిటికల్ పార్టీల ప్రతినిధులకు గానీ, మీడియా కు గానీ ఇవ్వకూడదని, ఎన్నికల కమిషన్ సూచించినపుడే ఇవ్వాలని తెలిపారు.

జిల్లా ఎస్.పి దీపిక మాట్లాడుతూ స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణ కోసం వల్నరబిలిటి మాపింగ్ చేయాలని, హెచ్ సి నుండి ఆ పైన ఉన్న కాడర్ వాళ్ళను సెక్టరల్ అధికారులుగా నియమించడం జరిగిందని, ఒక్కో సెక్టార్ కు 10 నుండి 12 పోలింగ్ స్టేషన్లు ఉంటాయని తెలిపారు. క్షేత్ర స్థాయి లో అన్ని నియోజకవర్గాల పరిధి లో భౌతికంగా పర్యటించి అన్ని వర్గాల నుండి ఓటింగ్‌కు అవరోధం కలిగించే అంశాలను క్షుణ్ణంగా సేకరించాలని సూచించారు. ఇందులో టైం లైన్, గైడ్ లైన్స్ పాటించాలని తెలిపారు. గత 5 ఎన్నికలలో జరిగిన ఘటనల ఆధారంగా పరిశీలించాలని, మహిళా పోలీస్ సహకారాన్ని కూడా తీసుకోవాలని తెలిపారు. ఈ నివేదికలు ఎన్నికల నిర్వహణకు అత్యంత కీలకమైనవని కనుక జాగ్రత్త వహించాలని తెలిపారు.

వల్నరబిలిటి మాపింగ్ పై మెప్మా పి.డి. సుధాకర్, 1 టౌన్ సి.ఐ బెండి వెంకట రావు పవర్ పాయింట్ ద్వారా శిక్షణ లో వివరించారు. ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డి.ఆర్.ఓ అనిత, రెవిన్యూ, పోలీస్, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అయోధ్యపురి కాలనీలో శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పట్టణ మున్సిపాలిటీకి చెందిన అయోధ్యపురి కాలనీలో సమరసతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి శ్రీవాణి ట్రస్టు ఆర్థిక సహాయంతో శ్రీ సీతా రాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని బుధవారం నాడు వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం అర్చకులు ప్రత్యేక హెూమాన్ని చేశారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణమాచార్యుల స్వామిజీ మాట్లాడుతూ హిందూ దేవాలయాల విశిష్టతను వివరిస్తూ,వారం వారం భజన, ఏకాదశి రోజున నగర సంకీర్తన, రెండవ శనివారము సత్సంగం, ప్రతీ పౌర్ణమికి సామూహిక హారతి తప్పకుండా నిర్వహించాలన్నారు.అదే విధంగా ప్రతీ రోజు ధూపదీప నైవేద్యాలు విధిగా జరగాలన్నారు. అనంతరం అన్నసమారాధన చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా ధర్మప్రచారకులు నక్కా సత్యన్నారాయణ, జిల్లా మహిళా కన్వీనర్ కలిగట్ల లలిత, సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు, మండలం కన్వీనర్ రాజాన సత్యన్నారాయణ రాంబిల్లి మండల కన్వీనర్ చింతకాయల గగన్ కుమార్,ఆలయ కమిటీ సభ్యులు ఆద్యాత్మిక పెద్దలు పాల్గొన్నారు.



## కోడూరులో ఎంఎస్ఎంఈ పార్కుకు ముఖ్యమంత్రివర్చువల్ గా భూమిపూజ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పారిశ్రామికంగా పురోగమిస్తున్న అనకాపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి రెండు కార్యక్రమాలకు భూమి పూజ చేయడంతో మరొక అడుగు పడిందని జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వర్చువల్ భూమి పూజ కార్యక్రమంలో ఆయన ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి తో కలిసి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి భూమి పూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కోడూరు ఎంఎస్ఎంఈ లేఅవుట్ లో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో రూ.40.57 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు, ఇంకా అచ్యుతాపురం ఏపీఐఐసీలో క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం క్రింద మౌలిక వసతులు కల్పనకు రూ.13.45 లతో చేపట్టే బృహత్తర ప్రణాళికకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భూమి పూజ చేశారని తెలిపారు. ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా పారిశ్రామికంగా త్వరితగతిన అభివృద్ధి చెందేందుకు ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టి పెడుతున్నారని చెప్పారు. ముఖ్యంగా చిన్న మధ్య తరహా పరిశ్రమలు అభివృద్ధి చెందినట్లయితే జిల్లాలో ఉద్యోగ అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని చెప్పారు. ఈ సమావేశంలో జెడ్పి వైస్ చైర్మన్ బి. వరాహ సత్యవతి, ఏపీఐఐసీ జెడ్.ఎం. త్రినాధ్, పరిశ్రమల శాఖ జిఎం శ్రీధర్, పరవాడ జడ్పిటిసి డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తొలుత భయపడ్డాం.. కానీ, నమ్మకాన్ని వీడలేదు: మోదీతో కార్మికుల సంభాషణ



ఉత్తరాఖండ్‌లోని ఉత్తర్‌కాశీలో గల సిల్‌క్యారా సొరంగంలో చిక్కుకున్న 41 మంది కార్మికులను క్షేమంగా బయటకు తీసుకురావడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయి. 17 రోజుల పాటు సొరంగంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడిపిన ఆ కూలీలు.. మంగళవారం రాత్రి ఎట్టకేలకు బాహ్య ప్రపంచాన్ని చూశారు. వారు బయటకు రాగానే తమను కాపాడిన సహాయక సిబ్బంది, అధికారులకు చెమ్మగిల్లిన కళ్లతో కృతజ్ఞతలు తెలిపారు.

సహాయక చర్యలు పూర్తయిన అనంతరం ప్రధాని మోదీ కూలీలందరితో ఫోన్లో మాట్లాడి వారి క్షేమ సమాచారం తెలుసుకున్నారు. యోగా, మార్నింగ్ వాక్‌తోనే తమలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకున్నట్లు ఈ సందర్భంగా ఓ కూలీ ప్రధానికి తెలిపారు. "మేం సొరంగంలో చిక్కుకుపోయినా చాలా ధైర్యంగా ఉన్నాం. ఈ ప్రభుత్వం విదేశాల్లో ఉన్న భారతీయులనే కాపాడింది. దేశంలో ఉన్న మమ్మల్ని కచ్చితంగా కాపాడగలదన్న భరోసాతో ఆందోళన చెందలేదు. ఈ 17 రోజులు మేమంతా కలిసిమెలిసి ఉన్నాం. యోగా, మార్నింగ్ వాక్ వంటివి చేసి మాలోని స్థైర్యాన్ని పెంచుకున్నాం" అని బిహార్‌కు చెందిన ఓ కూలీ ప్రధానితో అన్నారు.

**శిథిలాలు కూలగానే..**

"నవంబరు 12న సొరంగంలో పనిచేస్తుండగా ఒక్కసారిగా శిథిలాలు పడ్డాయి. అప్పుడే మేం ఇందులో చిక్కుకుపోయామని అర్థమైంది. తొలి 10-15 గంటలు చాలా కష్టంగా అనిపించింది. ఆ తర్వాత అధికారులు సహాయక చర్యలు చేపట్టి మేం ఉన్న ప్రాంతం వరకు ఓ గొట్టాన్ని పంపించారు. దాని నుంచి అన్నం, పప్పు, డ్రైఫ్రూట్స్ వంటివి మాకు అందించారు. మేము చిక్కుకుపోయిన చోట ఓ మైక్‌ను అమర్చడంతో మా కుటుంబసభ్యులతోనూ మాట్లాడగలిగా. సురక్షితంగా బయటపడటం ఆనందంగా ఉంది" అని విశ్వజీత్ కుమార్ వర్మ అనే కార్మికుడు సంతోషం వ్యక్తం చేశారు.

**నమ్మకాన్ని కోల్పోలేదు..**

"తొలుత కొన్ని గంటలు చాలా ఇబ్బందిపడ్డాం. ఊపిరి కూడా తీసుకోలేకపోయాం. కానీ, ఆ తర్వాత మాకు బాహ్య ప్రపంచంతో కాంటాక్ట్ అందింది. నాటి నుంచి పరిస్థితులు సాధారణంగా మారిపోయాయి. సొరంగంలో ఉన్నన్ని రోజులు ఎప్పుడూ నమ్మకాన్ని కోల్పోలేదు. మేం ఆరోగ్యంగా ఉన్నాం. మమ్మల్ని కాపాడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన కార్మికుడు విశాల్ తెలిపారు.

ప్రస్తుతం 41 మంది కూలీలు ఆరోగ్యం నిలకడగానే ఉందని అధికారులు వెల్లడించారు. అయితే, ముందు జాగ్రత్త చర్యగా వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అవసరమైతే వారిని ఎయిమ్స్ దేహ్రాదూన్‌కు తరలించనున్నట్లు తెలుస్తోంది. రెండు మూడు రోజులు అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి, క్షేమంగా ఉన్నారని స్పష్టమైన తర్వాతే వారిని స్వస్థలాలకు పంపించనున్నారు.

## ప్రపంచ స్థాయి నిపుణులుగా ఏయూ విద్యార్థులు ఎదగాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ స్థాయి నిపుణులుగా ఏయూ విద్యార్థులు ఎదగాలని ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు అన్నారు. ఏయూ టిఎల్ఎన్ సభామందిరంలో స్టాటస్టిక్స్ విభాగం విద్యార్థులు ఫ్రెషర్స్ డే వేడుకలను ఆయన ఈ రోజు ప్రారంబించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడం, వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకోవడం, మంచి ఆలోచన సరళిని కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కరికులంలో మార్పులు చేస్తున్నామన్నారు. దీనిలో భాగంగా విద్యార&ఉథలకు మూక్స్ కోర్సులు, వేల్యూ ఏడెడ్ కోర్సులను భాగం చేసామన్నారు.

ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ మాట్లాడుతూ వర్సిటీ విద్యార్థుల్లో జవాబుదారీతనం, బాధ్యత గణనీయంగా పెరగడం గమనించామన్నారు. అపారమైన సామర్థ్యాలను సక్రమంగా వినియోగిస్తూ ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. సమిష్టిగా పనిచేస్తూ నాక్‌లో అత్యుత్తమ స్కోర్ సాధించామన్నారు. కార్యక్రమంలో బిఓఎస్ చైర్ పర్సన్ ఆచార్య నిరుపమ దేవి, విభాగాధిపతి ఆచార్య బి.మునిస్వామి, విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అత్యంత ఘనంగా కోటి కుంకుమార్చన కార్యక్రమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్నంలోని అగ్గి మర్రి చెట్టు వద్ద నిలిపిన శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవంలో భాగంగా బుధవారం కోటి కుంకుమార్చన ఆధ్యాత్మిక కార్యక్రమం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. డిసెంబర్ 8వ తేదీ వరకు ఈ కోటి కుంకుమార్చన కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు కొణతాల కారు బాబు తెలిపారు. శ్రీ జగన్నాథ స్వామి ఆలయం కళ్యాణమండపం లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మొదటి రోజు శ్రీ గౌరీ పరమేశ్వరుల ఇత్తడి విగ్రహాలు విరాళ ప్రదాతలు కొణతాల సత్యనారాయణ రత్నాజీ దంపతులు తో పాటు 101 మంది దంపతులు పాల్గొన్నారు. జగన్నాథ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ నేతృత్వంలో వేద పండితులు ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కోటి కుంకుమార్చన నిర్వహణ కమిటీ చైర్మన్ కొణతాల కారు బాబు కార్యదర్శి బుద్ధ వీరు నాయుడు, కోశాధికారి కాండ్రేగుల వెంకట సత్యనారాయణ దంపతులు పాల్గొన్నారు. కొణతాల అనంతరం సూర్యలక్ష్మి దంపతులు విరాళంతో అన్న ప్రసాదం కార్యక్రమం జరిగింది. ఆధ్యాత్మిక కార్యక్రమాలు తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు.

# జిల్లాలో జగనన్న గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా జిల్లాలో జగనన్న ఇళ్ల నిర్మాణ ప్రగతిని వేగవంతం చేయాలని హౌసింగ్ స్పెషల్ సెక్రెటరీ బి.ఎం.దివాన్ అధికారులను ఆదేశించారు. జగనన్న ఇళ్ల నిర్మాణ ప్రగతి తీరుపై హౌసింగ్, జివిఎంసి , వి.ఎం.అర్.డి.ఎ , ఆర్ డబ్ల్యూ ఎస్ , ఈపీడీసీఎల్ , నిర్మాణ ఏజెన్సీలు, ఇతర సంబంధిత శాఖల అధికారులతో బుధవారం వి.ఎం.అర్.డి.ఎ సమావేశపు మందిరంలో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా హౌసింగ్ స్పెషల్ సెక్రెటరీ బి.ఎం.దివాన్ మాట్లాడుతూ జగనన్న ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని , జిల్లాలో జగనన్న ఇళ్ల నిర్మాణాల పనులను వేగవంతం చేసేందుకు డిసెంబర్ , 1వ తేదీ నుండి జనవరి, 30వ తేదీ వరకు 60 రోజులపాటు ప్రత్యేకంగా 'మెగా కంప్లీషన్ డ్రైవ్ ' ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ డ్రైవ్ లో ఇప్పటికే ప్రారంభించిన ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు కృషి చేయాలనీ ఆయన ఇంజనీరింగ్ అధికారులకు పిలుపునిచ్చారు. పని ప్రారంభించిన ప్రతి ఇంటికి బ్యాంకు ఖాతాలు తెరవాలన్నారు . గృహ నిర్మాణ లక్ష్యాలను మండల, గ్రామ, సచివాలయాలు వారీగా నిర్దేశించడం జరిగిందని, గ్రామ/వార్డ్ వార్డ్ సచివాలయాల్లోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ అమినిటీ సెక్రటరీలు రానున్న రెండు నెలలు జగనన్న ఇళ్ల నిర్మాణ ప్రగతిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా ఎంపిడిఓలు, గృహ నిర్మాణ శాఖాధికారులు పర్యవేక్షించాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, సిమెంట్, ఐరన్ కి ఎటువంటి కొరతా లేదని, ఇళ్ల నిర్మాణపనులలో లబ్ధిదారులకు పూర్తి స్థాయి సహకారం అందించి ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

**నిర్మాణ ఏజెన్సీలు నిర్దేశిత లక్ష్యాలను సాధించాలి: కలెక్టర్**


జిల్లా కలెక్టర్ డా ఎ మల్లిఖార్జున మాట్లాడుతూ జిల్లాలో రెండవ దశలో 16,676 ఇండ్లు పూర్తి చేయుటకు చర్యలు చేపట్టామన్నారు . నిర్మాణ ఏజెన్సీలు తమకు నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అవసరమైన లేబర్ , సెంట్రింగ్ సామాగ్రి , ఇటుకలు సమకూర్చుకోవాలని ఆదేశించారు. లేనియెడల ఏజెన్సీ కాంట్రాక్టు రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి జగనన్న లేఔట్ కాలనీలో ముఖ ద్వార ఆర్చును త్వరత గతిని నిర్మించాలని అన్నారు. లేఔట్లలో ప్రత్యేక శ్రద్ధ వహించి డ్రైనేజీ, రోడ్లు, నీటి సదుపాయం మొదలు మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమంత్రి ఫిబ్రవరి మొదటి వారంలో రెండవ దశ సామూహిక గృహ ప్రవేశాలు చేయనున్నారని అన్నారు. నిధులకు కొరత లేదని , ఈ రెండు నెలల కాలంలో తమ లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ అఖిల, ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్ , భాస్కర్ రెడ్డి ,, జివిఎంసి , వి.ఎం.అర్.డి.ఎ , ఆర్ డబ్ల్యూ ఎస్ , ఈపీడీసీఎల్ , మైన్స్ , జిఎం డి ఐ సి, నిర్మాణ ఏజెన్సీలు, హౌసింగ్ ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబరు 3న అతి భారీ వర్షాలు

ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. ఇది నవంబరు 30 నాటికి వాయుగుండంగా ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. అనంతరం, డిసెంబరు 2 కల్లా నైరుతి బంగాళాఖాతంలో ఆగ్నేయ బంగాళాఖాతాన్ని అనుకుని తుపానుగా బలపడుతుందని ఐఎండీ వివరించింది.

దీని ప్రభావంతో డిసెంబరు 3న రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆ మేరకు రాయలసీమకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. గరిష్ఠంగా 115.6 మిల్లీమీటర్ల నుంచి 204.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశాలున్నాయని తెలిపింది.




కోస్తాంధ్రలో డిసెంబరు 2 నుంచి 4 వరకు విస్తారంగా వర్షాలు కురుస్తాయని, అక్కడక్కడ భారీ వర్షాలు పడతాయని వెల్లడించింది. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు నవంబరు 30 కల్లా తిరిగొచ్చేయాలని ఐఎండీ హెచ్చరించింది.

# సింహాచలంలో వరుణయాగం

### పవిత్ర జలాలతో త్రిపురాంతకస్వామికి అభిషేకం



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని సింహగిరి పై వరుణ యాగం అత్యంత వైభవంగా చేపట్టారు.. ఈ మేరకు బుధవారం సింహాచలేశుని ఆలయ క్షేత్ర పాలకుడు శ్రీ త్రిపురాంతక స్వామివారి దేవాలయంలో స్వామివారికి అష్టోత్తర శతకలశాభిషేకం నిర్వహించారు.ముందుగా విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం జరిపించారు. వైదికులంతా గంగధారకు వెళ్లి పవిత్ర జలాలను తీసుకువచ్చి మూలవిరాట్ నీ అభిషేకించారు. స్వామివారికి అర్చన చేసి వైదికులు, అధికారులు మరోసారి గంగధారకు వెళ్లి పూర్ణకలశతో ప్రకృతి జలాలను తీసుకువచ్చి త్రిపురాంతకుడ్ని అభిషేకం చేశారు. మంగళ నీరాజనాలు సమర్పించారు. కార్యక్రమంలో ఈఓ ఎస్.శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఈ యాగము తో విస్తారము గా వర్షాలు కురవాలని ఆకాంక్ష వ్యక్తం చేసారు..అంతే కాకుండా కార్తీక మాసం లో వరుణ యాగం చేపట్టడం ఎంతో శుభ పరిణామం అన్నారు. త్రిపురాంతక స్వామి ఆలయం లో జరిగే అన్ని ఉత్సవాలలో భక్తులును మరింతగా బాగ స్వామ్యము చేయాలన్నారు. అయా పూజా కార్య క్రమాలు లో ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీను బాబు, బయ్యవరపు రాధ,ఏ ఈ ఓ లు పి నరసింగరావు, నారసింహరాజు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు రమణమూర్తి ద్వయం, వేద పండితులు సురేష్, సుబ్రహ్మణ్యం , వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు
సంప్రదించండి
8008767633,
7981904385

# ఆచార్య రంగధామారావు చిరస్మరణీయుడు : విసి సమత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఆచార్య కె.రంగధామరావు స్మారక ప్రసంగ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఏయూ ఇంచార్జి వీసీ ఆచార్య కె.సమత ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య కె.సమత మాట్లాడుతూ ఇటువంటి సదస్సుల వలన ప్రముఖుల జీవితాలు, పరిశోధన రంగంలో చేసిన కృషిని తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఆచార్య రంగధామారావు జీవితాన్ని నేటితరం యువత తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏయూ మాజీ వీసీ ఆచార్య జి.ఎస్.ఎన్ రాజు, ఏయూ విశ్రాంత ఆచార్యులు సి.శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు. ఐఐటి, చెన్నయ్ విశ్రాంత ఆచార్యులు ఐ.శోభనాద్రి, ఐఐఎస్సి బెంగళూరు విశ్రాంత ఆచార్యులు జె.రామక్రిష్ణలు ప్రసంగించారు. కార్యక్రమంలో భౌతిక శాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఎస్.శ్రీనివాస రావు, విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాజిక సాధికార బస్సు యాత్రను ప్రారంభించిన వైవి సుబ్బారెడ్డి



ఈరోజు మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గ పరిధి లో గరుగుమిల్లి గ్రామం లో సామాజిక సాధికార బస్సు యాత్రపై పత్రికా సమావేశం లో పాల్గొని, సామాజిక సాధికార బస్సు యాత్రను జెండా ఊపి ప్రారంభించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త శ్రీవైవి సుబ్బారెడ్డి, ఆయనతోపాటు మాజీ ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి, మన్యం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పరీక్షిత్ రాజుగారు, మంత్రులు , ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిరోధకంపై దక్షిణ భారతదేశ కార్ యాత్ర ప్రారంభించిన మేయర్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పిలుపు నిచ్చారు. హిమ హ్యూమానిటీరియన్ స్వచ్ఛంద సేవా సంస్థ, సింహాద్రి టిఎంటి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిరోధకంపై చేపట్టిన దక్షిణ భారతదేశ కారు అవగాహన యాత్రను నగర మేయర్ హరి వెంకట కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఒరిస్సా స్టీవ్ డోర్స్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ జె.కె.నాయక్, బివికే కాలేజ్ కరస్పాండెంట్ వై శ్రీధర్, ప్రిన్సిపల్ డి వి ఎల్ ఎన్ జోగిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ వెంకట కుమారి సభలో మాట్లాడుతూ హిమ, సింహాద్రి టిఎంటి సంస్థలు సంయుక్తంగా మాదకద్రవ్యాల నిరోధకంపై అవగాహన శిబిరాలు నిర్వహించి, యువతకు కరపత్రాలు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయమన్నారు. సరదాల కోసం స్నేహితుల ప్రోద్బలంతో, చెడు అలవాట్ల ప్రభావంతో మాదక ద్రవ్యాల అలవాట్లకు గురి అవుతున్నారని, ఈ చెడు అలవాట్లు పిల్లల భవిష్యత్తును సర్వనాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువత సన్మార్గంలో నడవాలని హితవు పలికారు. గౌరవ అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ జడ్జి పైలా సన్నీ బాబు మాట్లాడుతూ డ్రగ్స్ కోసం యువత నేరాలు చేస్తున్నారని, స్కూల్ , కాలేజీల్లో ను మాదకద్రవ్యాల ప్రాకడం దురదృష్టకరమన్నారు. క్రీడలు, సాంస్కృతి, సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని తద్వారా చెడు అలవాట్లు తొలగిపోతాయన్నారు. సేవా భావాన్ని అలవర్చుకోవాలన్నారు.

హిమ చైర్మన్ బి.ఎన్.మూర్తి, అధ్యక్షులు శరగడం సురేష్, బీసీ సంఘం నాయకులు నరవ రాంబాబు మాట్లాడుతూ 25 రోజులపాటు ఈ ర్యాలీ ఉంటుందని దక్షిణ భారతదేశంలోని ఐదు రాష్ట్రాల్లో దారి పొడుగునా కళాశాల విద్యార్థులకు ఆయా భాషల్లో ముద్రించిన కరపత్రాలు పంచి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తామన్నారు. ఈ ర్యాలీలో హిమ ఫౌండర్, జనరల్ సెక్రెటరీ టీ.వి.డీ.దాస్, సభ్యులు బి.ఎన్.నంద, ఎం. కాశీ విశ్వనాథ్, ఎస్కే.కాసిం పాల్గొన్నారు.

Sugar Free
Fitearly
నడివయస్కులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन
फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన
ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం
శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్,
వే ప్రోటీన్,
బ్రాహ్మి,
హరితకి,
సీ భక్తారన్,
శొంఠి,
తులసి,
అశ్వగంధ
తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కంమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PRIVATE LIMITED
HEALTH AND HAPPINESS
Compli
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

# ఆటోల ప్రత్యేక తనిఖీలు, 21 కేసుల నమోదు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్కూలు విద్యార్థులను తీసుకుపోతున్న ఆటోలు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని డి.టి.సి రాజ రత్నం తెలియజేశారు.

నేడు జిల్లాలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తగరపువలస, ఆనందపురం, అగనంపూడి, గాజువాక ప్రాంతాలలో స్కూలు ఆటోల పై ప్రత్యేక తనిఖీలు చేప్పటి నిబంధనలను పాటించని 21 ఆటోల పై కేసులను నమోదు చేయడం జరిగింది మరియు 2 స్కూలు బస్సుల పై కేసులు నమోదు చేయడం జరిగింది. నవంబర్ 1 నుండి నేటి వరకు ప్రత్యేక తనిఖీలు చేపట్టి నిబంధనలను పాటించకుండా, అధికంగా స్కూలు విద్యార్థులను తీసుకుపోతున్న 151 ఆటోల పై కేసులు నమోదు చేయడం జరిగింది. అలాగే ఎవ్వరైనా ఆటోలలో అధిక ప్యాసింజర్లను ఎక్కించిన, పరిమితికి మించి స్కూలు విద్యార్థులను తీసుకుపోయిన, ప్రమాదకరమైన రీతిలో ప్రయాణీకులను ఎక్కించిన, నడిపిన వారి వాహనాలను సీజు చేస్తామని తెలియజేయడమైనది. కనుక అందరూ ఇది గమనించి నిబంధనలను పాటించాలని తెలియజేయడమైనది.

అంతేకాకుండా తగరపువలస, ఆనందపురం ప్రాంతాలలో ఆటో డ్రైవర్లకు రోడ్డు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటారు వాహన తనిఖీ అధికార్లు, ఐ వేణు గోపాల రావు బాలాజీ రావు, రాజా రావు, శిరీష, శిరీష దేవి పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676